ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

**భద్రాచలం రాముల వారి మీద ఆన... ఇది మా కాంగ్రెస్ కార్యకర్తల మాట..**

- తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ దే అధికారం...
- సీఎం రేవంత్ రెడ్డి

➢ 10వ పేజిలో..

SATURDAY 11TH JULY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 115 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 11 జూలై 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :115 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



# రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యం

- కాంగ్రెస్ ప్రచారాసభగా రైతు ఆశీర్వాద సభ
- తెలంగాణలో 20 ఎంపి సీట్లు గెలిపిస్తే రాహుల్ ప్రధాని
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్‌దే గెలుపు
- కల్వకుంట్ల కుటుంబాన్ని రాజకీయంగా తొక్కివేస్తా
- కెసిఆర్‌ను ఫామ్‌హౌజ్‌కే పరిమితం చేసేశాం
- మధిర రైతు ఆశీర్వాద సభలో భరోసా నిధులు విడుదల
- సభలో సిఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



ఖమ్మం,జూలై10 ఖమ్మం జిల్లాలో జరిగిన రైతు ఆశీర్వాద సభ కాస్తా..ఎన్నికల ప్రచార సభగా మారింది. రాహుల్‌ను ప్రధానిని చయేయడమే తమ లక్ష్యమని సిఎం రేంవత్ రెడ్డి ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో 20 పార్లమెంట్ సీట్లు గెలిపించాలని, దీంతో రాహుల్‌ను ప్రధానిని చేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే వచ్చే ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్‌దే అధికారమని కూడా రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. ఇదే సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు 2028 డిసెంబర్‌లో జరగవని చెప్పారు. అసెంబ్లీ స్థానాల

➢ మిగతా 2వ పేజిలో..



## ఆయిల్ పామ్ సాగుతో కోతుల బెడద ఉండదు

- ప్రతి గ్రామంలో కనీసం వంద ఎకరాల్లో సాగు చేయాలి
- రైతులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన

సిద్దిపేట,జూలై10 ఆయిల్ పామ్ డిమాండ్‌కి తగ్గ ఉత్పత్తి లేదని.. రైతులు ఆ సాగు వైపు మొగ్గు చూపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా కోతుల బెడద ఉండదని.. వాతావరణ మార్పుల ఇబ్బంది ఉండదని చెప్పుకొచ్చారు.నర్మెటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో 50 వేల ఎకరాలు ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.. ఇప్పుడు 14 వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పెంచడానికి 5 ఎకరాలపైన ఉన్న రైతులతో సమావేశం ఏర్పాటు

➢ మిగతా 2వ పేజిలో..



## డిపెండెంట్ ఉద్యోగాలపై పోరాటం ఆగదు

- 20నుంచి చేపట్టబోయే దీక్ష యథాతథం
- మణుగూరు పర్యటనలో కవిత స్పష్టీకరణ

భద్రాద్రి కొత్తగూడెం,జూలై10 సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో పోరాటం సాగుతుందని తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. 20వ తేదీ లోపు డిపెండెంట్ ఉద్యోగాలపై ప్రభుత్వం

➢ మిగతా 2వ పేజిలో..

## నీటిపారుదల మంత్రిగా హరీష్ చేసిందేమిటి?

- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ పిసిసి చీఫ్
- కాంగ్రెస్‌లోకి వస్తామంటే ఆలోచిస్తామని వెల్లడి
- బిఆర్ఎస్ నిధులపై కవిత వ్యాఖ్యల్లో నిజముందని వెల్లడి



హైదరాబాద్,జూలై10: మూడు నెలలు నీటిపారుదల మంత్రిగా అవకాశం ఇస్తే నీటి సమస్యను పరిష్కరించి చూపిస్తానంటూ బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలపై

➢ మిగతా 2వ పేజిలో..

## కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

- హరీష్ రావు అసమర్థుడని ఆనాడే గుర్తించిన కెసిఆర్
- హుజూర్‌నగర్‌లో మోడల్ కాలనీకి మంత్రి ఉత్తమ్ శంకుస్థాపన



నల్లగొండ,జూలై10 కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి ప్రధాన కారణం కేవలం బీఆర్ఎస్ పార్టీయేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎక్కువ మొత్తం ఖర్చు పెడితే.. ఎక్కువ కమిషన్ వస్తుందనే దురాశతోనే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును తొలగించి కాళేశ్వరం అని పేరు మార్చారని ఆరోపించారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావుపై మంత్రి ఉత్తమ్

➢ మిగతా 2వ పేజిలో..

## కూకట్‌పల్లి ముత్తూట్‌లో భారీ మోసం

- ఖాతాదారుల బంగారానికి రెక్కలు
- పక్కదారి పట్టించిన మేనేజర్ ప్రియాంక రెడ్డి
- రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

➢ 2వ పేజిలో..



## గతంలో రైతుబంధు కోసం తిప్పించుకున్నారు

- రెండున్నర ఏళ్లలోనే మహిళలకు రూ. 67,000 కోట్ల రుణాలు
- పండించిన ప్రతి గింజను కొంటున్నాం• రైతు ఆశీర్వాద సభలో డిప్యూటి సిఎం భట్టి

ఖమ్మం,జూలై10 తెలంగాణలోని రైతులకు పెట్టుబడి సాయం అందించే క్రమంలో ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రైతు భరోసా పథకం కింద నూతనంగా రూ. 1,009 కోట్ల నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేయగా, ఆ మొత్తాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. గత ప్రభుత్వం రైతు బంధు నిధుల కోసం 169 రోజులు తిప్పించుకునేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లు ఇచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి

➢ మిగతా 2వ పేజిలో..

## కాళేశ్వరంపై కాంగ్రెస్, బిఆర్ఎస్ డ్రామాలు

- ప్రాజెక్ట్ పునరుద్దరణపై కావాలనే జాప్యం
- నాకు పార్టీకన్నా తెలంగాణ ముఖ్యమన్న ఎంపి ఈటెల



హైదరాబాద్,జూలై10 కాళేశ్వరం విషయంలో డ్రామాలు ఆడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్‌పై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్ చేయకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఉత్తర తెలంగాణకు నీళ్ల జంక్షన్ మిడ్ మానేరు అని తెలిపారు. కరువు వస్తుందని తెలిసీ ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. లోలెవల్ పాయింట్‌కు వచ్చే నీటిని ఎందుకు ఎత్తిపోయడం లేదని ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. 'నేను తెలంగాణ మట్టిబిడ్డను.. ఉద్యమకారున్ని.. అదే నా గుర్తింపు. నాకు తెలంగాణ ఫస్ట్.. తర్వాతే పార్టీ.. వ్యక్తిగతం. రాజకీయాల కోసం తెలంగాణ ప్రజలకు నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకోను. చీల్చి చెండాడుతా. నేను ఒకరు ఆడించినట్టు ఆడే వ్యక్తిని కాదు. మేము

➢ మిగతా 2వ పేజిలో..

## నిర్ణీత గడువులోగా సర్ పక్రియ పూర్తి చేయాలి

**ఉప ఎన్నికల కమిషనర్ డా. పవన్ కుమార్ శర్మ**

➢ 2వ పేజిలో..

## మధిరలో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు

**డిప్యూటి సిఎం అభ్యర్ధనతో సిఎం రేవంత్ అంగీకారం**

ఖమ్మం,జూలై10 ఖమ్మం జిల్లా మధిరలో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటుకు సిఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. డిప్యూటి సిఎం భట్టి

➢ మిగతా 2వ పేజిలో..

# నీటిపారుదల మంత్రిగా హరీష్ చేసిందేమిటి?

టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ముందు ఆయన కాంగ్రెస్‌లో చేరితే ఆ తరవాత ఆలోచిస్తామని అన్నారు. శుక్రవారం గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. హరీశ్ రావు నిజంగా కాంగ్రెస్‌లోకి వస్తానంటే పార్టీలో చర్చిస్తామన్నారు. పొలిటికల్ ఎఫైర్స్ కమిటీలో చర్చించి హరీశ్‌ను చేర్చుకోవాలా? వద్దా? అని నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పదేండ్లు ఏం చేయని వారు మూడు నెలల సమయంలో ఏం చేస్తారని అన్నారు.హరీశ్‌రావు పదేళ్లు మంత్రిగా ఉండి ఏం చేశారు? ఆయన జలవనరులశాఖ మంత్రిగా ఉన్నప్పుడు నిర్మించిన ప్రాజెక్టే కుంగింది.. దాని గురించి ఏం చెప్పాలి. పదేళ్లు మంత్రిగా ఉంటూ ఏం చేశారు?.. మళ్లీ మూడు నెలలు ఎందుకు? బీఆర్ఎస్ పార్టీ నిధులపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణల్లో నిజముంది. ఒక ప్రాంతీయ పార్టీకి రూ.1,400 కోట్లు ఎలా వచ్చాయి? హరీశ్‌రావు కాంగ్రెస్‌లోకి వస్తానంటే కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.' అని మహేశ్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ అప్పులు, తప్పులను సరి చేస్తున్నామని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత గొడవలపై మహేశ్ స్పందిస్తూ.. కాంగ్రెస్ పార్టీలో భిన్నాభిప్రాయాలు సహజమన్నారు. మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. తుంగతుర్తి సమస్య కూడా పరిష్కారం అవుతుందని చెప్పారు. ఇరు వర్గాల వాదనలు వింటామన్నారు. పార్టీలో అందరూ సమానమే అని తేల్చిచెప్పారు. క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బిజీగా ఉండడం వల్ల ఇద్దరు సీనియర్ నాయకులను సమస్య పరిష్కారం కోసం నియమించామని అన్నారు. సస్పెండ్ చేయడమే పరిష్కారం కాదన్నారు. వరంగల్‌లో మంత్రి కొండా సురేఖ- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తుంగతుర్తిలో నేతల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. దీనిపై ఇప్పటికే ఇద్దరు సీనియర్లను పరిశీలకులుగా నియమించామని చెప్పారు. వరంగల్ అంశాన్ని సచిన్ సావంత్‌కు, తుంగతుర్తి బాధ్యతను జగ్గారెడ్డికి అప్పగించాం. అందరితో చర్చించి ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటాం. ప్రభుత్వాన్ని కూలగొడతామని అన్నప్పుడు.. పది మంది ఎమ్మెల్యేలు తమకు మద్దతు ఇచ్చారని చెప్పారు. నీళ్ల దోపిడీ జరిగినప్పుడు ఈటల మంత్రిగా ఉన్నారని మహేశ్ గుర్తుచేశారు.

## కూకట్‌పల్లి ముత్తూట్‌లో భారీ మోసం

హైదరాబాద్,జూలై10 హైదరాబాద్ కేపీహెచ్‌బీ పీఎస్ పరిధిలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. ముత్తూట్ ఫైనాన్స్ మేనేజర్ ప్రియాంకరెడ్డి వినియోగదారుల బంగారాన్ని మరో సంస్థలో తాకట్టుపెట్టారు. తద్వారా కోట్ల రూపాయలు దారి మళ్లించినట్లు సమాచారం. ఈ మోసానికి పాల్పడ్డట్లు గుర్తించడంతో వ్యవహారం బయటపడింది. తాకట్టుపెట్టిన బంగారం ఇప్పించాలని పలువురు వినియోగదారులు ప్రియాంకను నిలదీశారు. ఆమె పొంతనలేని సమాధానాలు చెప్పడంతో భారీ మోసం బయటపడింది. ఈ ఘటనపై కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో వినియోగదారులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కవాడిగూడకు చెందిన ప్రియాంకరెడ్డి.. కేపీహెచ్‌బీ ఆరో ఫేజ్‌లోని ముత్తూట్ ఫైనాన్స్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ముత్తూట్‌లో బంగారం డిపాజిట్ చేస్తే రూ.1.40 వడ్డీకి రుణాలు ఇస్తుంటారు. ప్రియాంక మాత్రం 50 పైసలకే ఇస్తానని నమ్మబలికి వినియోగదారులను బురిడీ కొట్టించింది. ఆ వడ్డీ ముత్తూట్‌కు కాకుండా సొంత ఖాతాకు జమచేయించుకునేది. తీసుకున్న రుణంపై టాపప్ ఇప్పిస్తానంటూ ఓటీపీలు చెప్పించుకుని మరో మోసానికి తెరలేపింది. టాపప్ ద్వారా వచ్చే డబ్బును వినియోగదారులకు చేరకుండా తన ఖాతాలోకి మళ్లించుకునేది. ఈ క్రమంలో తనతో పాటు ముత్తూట్‌లో పనిచేసేవారితో పక్కనే మరో ఫైనాన్స్ సంస్థ ప్రారంభించింది. ముత్తూట్ వినియోగదారులకు తెలియకుండానే డిపాజిట్ చేసిన బంగారు ఆభరణాలను ఆ సంస్థలో డిపాజిట్ చేయించేది. అనంతరం ఇతర సంస్థలకు అధిక వడ్డీలకు ఇస్తూ సొమ్ము చేసుకునేది. ఓ వృద్ధుడు తాను తీసుకున్న రుణం తీర్చి బంగారు ఆభరణాలు తీసుకునేందుకు గురువారం సంస్థ వద్దకు వచ్చారు. రుణం చెల్లించిన తర్వాత ఎంతకీ ఆభరణాలు ఇవ్వకపోవడంతో ఆయన ప్రియాంకరెడ్డిని నిలదీశారు. గమనించిన కొందరు వినియోగదారులు కూడా మేనేజర్‌ను ప్రశ్నించారు. చివరికి మోసపోయినట్లు గ్రహించి పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టామని ఎస్‌హెచ్‌వో రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆడిట్ చేయిస్తే ఎంత మోసం జరిగిందో తెలిసే అవకాశం ఉందన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో కోతుల బెడద ఉండదు

చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో మెగా పామ్ ఆయిల్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఒక్కో చిన్న గ్రామంలో 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు దాటిస్తే రూ.5 లక్షలు, పెద్ద గ్రామాల్లో 200 ఎకరాలపైన సాగు ప్రోత్సహిస్తే రూ.10 లక్షల అభివృద్ధి ప్రోత్సాహకాలు అందిస్తామని వెల్లడించారు. ఎల్‌నినో రాబోతోందని.. తీవ్ర కరవు కాటకాలు వర్షాభావ పరిస్థితులు ఉంటాయని మంత్రి తెలిపారు. దీంతో రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా రైతాంగం గురించి ఆలోచించే వారు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించాలని పొన్నం ప్రభాకర్ సూచించారు. దేశానికి ఆయిల్ పామ్ అత్యవసరమని మంత్రి వివేక్ వెంకట స్వామి అన్నారు. ఇరాన్ యుద్ధం వల్ల ధరలు పెరుగుతున్నాయని.. ఆయిల్ పామ్ దిగుమతి చేసుకుంటే ఇబ్బందులు తప్పవని.. అందుకోసం సొంతంగా ఉత్పత్తి పెంచాలని కోరారు. గత సంవత్సరం కాళేశ్వరం ప్రాజెక్ట్ లేనప్పటికీ 25 శాతం అదనంగా వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. ఆయిల్ పామ్‌కు పెద్దగా నీళ్లు అవసరం లేదన్నారు. చెన్నూరులో కూడా ఆయిల్ పామ్ సాగు వైపు చూస్తున్నారన్నారు '100 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేసిన గ్రామాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.5 లక్షలు ప్రోత్సాహకం ఇస్తే.. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నేను కూడా రూ.5 లక్షలు ఇస్తాను' అని మంత్రి వివేక్ ప్రకటించారు.

## డిపెండెంట్ ఉద్యోగాలపై పోరాటం ఆగదు

స్పష్టత ఇస్తే దీక్ష విరమణ చేస్తామని చెప్పారు. ప్రభుత్వం హామీ ఇవ్వకుంటే గాంధేయ మార్గంలో నిరాహార దీక్ష చేయనున్నట్లు కవిత ప్రకటించారు. శుక్రవారం ఆమె మణుగూరులో పర్యటించారు. రెండో విడత 'బాయిబాట' రెండో రోజు పర్యటనలో భాగంగా మణుగూరు సింగరేణి పీకే ఓసీపీ-2 ను సందర్శించారు. ఫస్ట్ షిఫ్ట్ కార్మికులతో మాట్లాడేందుకు కవిత ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం కవితను సింగరేణి అధికారులు అనుమతించడంతో కార్మికులతో మాట్లాడారు. ఈ నెల 20 తేదీన నిరవధిక నిరాహార దీక్ష చేయనున్నట్లు తెలిపారు. డిపెండెంట్ ఉద్యోగాల భర్తీ కోసం మెడికల్ బోర్డ్ ఏర్పాటు చేయాలని కవిత డిమాండ్ చేశారు. డిపెండెంట్ ఉద్యోగాలు సింగరేణి కార్మికుల హక్కు అని అన్నారు. అలియాస్ పేర్లు ఉన్న వారి నుంచి అఫిడవిట్లు తీసుకుని పేర్లు మార్చాలన్నారు. సింగరేణి బకాయిలు రూ.50 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో మూడు వేల ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. నెలకు రెండు సార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలన్నారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్, బిఆర్ఎస్ డ్రామాలు

స్వయం ప్రకాశితులం. ఎవరో మాట్లాడిస్తేనో.. స్క్రిప్ట్ రాసి ఇస్తేనో.. ఎవరి మెప్పుకోసమో మాట్లాడేవాళ్లం కాదు. అలా ఆరోపించే నీచులకు నేను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. నేను కాంగ్రెస్ పార్టీని, ఇంకో పార్టీని తిట్టడానికి రాలేదు. పని చేయాల్సిన వారిని అడుగుతున్నా. దేవాదులకు బెరాజ్ లేదు.. లేకుండానే నీళ్ల పంపు చేస్తున్నారు. మేడిగడ్డలో నీళ్లు నింపమని అడగడం లేదు.. ఉన్న నీళ్లను పంప్ చేయమని అడుగుతున్నా. రాజకీయాలు చేసి రైతులను ఇబ్బంది పడితే ఖబర్దార్. హైదరాబాద్‌కి ఇప్పుడే 107 ఓఉఆ నీళ్ల సరఫరా తక్కువ ఉంది. నీటి కొరత వస్తే ఎటు పోవాలి' అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యం

సంఖ్య 119 నుంచి 182కి.. లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26కి పెరుగుతాయని చెప్పారు. 2029 మే-జూన్‌లో శాసనసభ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. 182 స్థానాల్లో 117 సీట్లకు పైగా గెలుస్తామని.. ఇది భద్రాచలం రాముడిపై ఆన అని రేవంత్ వ్యాఖ్యానించారు. రైతుభరోసా తుది విడత సాయం పంపిణీ సందర్భంగా ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం జగన్నాథపురం లో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్, భాజపాపై విమర్శలు చేశారు. ఇక్కడి ప్రజలను చూస్తే నా గుండె పులకిస్తోంది. రాజకీయంగా నాకు పాలమూరు ప్రాణం. నా రాజకీయ ఎదుగుదలలో ఖమ్మం గుండెకాయగా పనిచేసింది. నేడు వరి కొనుగోలు చేసి బోనస్ ఇస్తున్నాం. రైతును రాజు చేయాలని మంత్రి తుమ్మల ప్రయత్నిస్తున్నారు. నాడు వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని అసత్యాలు చెప్పారు. ఉచిత కరెంట్.. కాంగ్రెస్ పేటెంట్ రైట్. మా ప్రభుత్వం వచ్చిన రెండున్నరేళ్లలో రైతులకు రూ.1.70లక్షల కోట్లు ఖర్చు చేశాం అని రేవంత్ అన్నారు. కల్వకుంట్ల కుటుంబాన్ని తెలంగాణ రాజకీయ ముఖచిత్రం నుంచి పాతాళానికి తొక్కే వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విశ్రమించరని రేవంత్‌రెడ్డి అన్నారు. గత ఎన్నికల సమయంలో కేసీఆర్ మాయమాటలు, మూటలతో వస్తున్నారని కొందరు చెప్పారు. వాళ్లని ఎలా ఎదుర్కోగలరని ప్రశ్నించారు. వాళ్లు ఎలా వచ్చినా కాంగ్రెస్ 65 సీట్లు గెలుస్తోందని ఆనాడే చెప్పా. ఎన్నికల్లో మాకు 64 సీట్లు వచ్చాయి. ఉప ఎన్నికల్లో మరో 2 గెలిచాం. బీఆర్ఎస్‌కు లోక్‌సభ ఎన్నికల్లోనూ గుండు సున్నా తప్పదని చేవెళ్ల సభలో చెప్పా. అన్ని ఎన్నికల్లోనూ నేను చెప్పినట్లుగానే ప్రజలు తీర్పు ఇచ్చారు. ఎన్నికల్లో ఓడించి పాపాల భైరవుడిని ఫాంహౌస్‌కి పరిమితం చేశాం. కౌరవ వంశాన్ని తెలంగాణ గడ్డ నుంచి తొలగిస్తాం. కాసుకో కేసీఆర్.. నిన్ను, నీ బంధువులను, సర్వేలను ఓడిస్తాం. మిమ్మల్ని ఓడించేందుకు రోజూ 18 గంటలు పనిచేస్తాం. మోదీ, అమిత్‌షా ఇతర పార్టీలను లొంగదీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్, ఆప్‌లను చీల్చారు. ఇతర పార్టీలను కూడా లొంగదీసుకుని లోక్‌సభ సీట్ల పెంపు బిల్లును ఎలా అయినా ఆమోదింపజేసుకోవడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఈ విషయంలో వారు విజయం సాధించడానికి అవకాశం ఉందని రేవంత్ అన్నారు. ఇకపోతే రైతు భరోసా తుది విడత నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఖమ్మంలో జరిగిన రైతు ఆశీర్వాద సభలో పాల్గొన్న రేవంత్ రెడ్డి.. అన్నదాతల నిధులు విడుదల చేసేందుకు బటన్ నొక్కారు. అనంతరం భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణలో పదేళ్లపాటు బీఆర్ఎస్ రాక్షస పాలన సాగిందని సీఎం రేవంత్ అన్నారు. వారి పాలనలో రైతులకు బేడీలు వేశారని మండిపడ్డారు. దీంతో ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అనేది లేకుండా ప్రజలు చేశారని ఆయన చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో 2023లో ఓ అద్భుతం జరిగింది. బీఆర్ఎస్‌ను కాదని కాంగ్రెస్‌లోకి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వచ్చారు. దీంతో ఆనాడు కాంగ్రెస్‌లోకి ఉప్పెనలా జనం వచ్చారు. కారు పార్టీని ప్రజలు ఇక్కడ మళ్లీ మొలకెత్తనీయకుండా చేశారు. 2023 ప్రభుత్వ ఏర్పాటు నుంచి ఏ ఎన్నికలైనా కాంగ్రెస్‌దే గెలుపు అంటూ ధీమా వ్యక్తం చేశారు. అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేశాం. ప్రతి సందర్భంలోనూ వారిని ఆదుకుంటూ వస్తున్నాం. రైతు కళ్లల్లో ఆనందమే మాకు ఆశీర్వాదం. కల్వకుంట్ల కుటుంబంలో ఒకరంటే ఒకరికి నమ్మకం లేదు. కుళ్లు, కుతంత్రాలు, కుట్రలతో బయటకు వస్తున్నారు. అధికారం పోయిందనే అక్కసుతోనే ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు. బావా బామ్మర్దులిద్దరూ ఊళ్లపై పడి తెగ తిరుగుతున్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని విషప్రచారం చేశారు. ఇప్పుడు కరెంట్ తీగలు పట్టుకోండి.. సలసల మాడిపోతారు. ఆనాడు డబుల్ బెడ్‌రూమ్‌ల పేరుతో సినిమా కథలు చెప్పారు. ఇప్పుడు పొంగులేటి 7 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్‌లు ఓపెన్ చేయాలని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. కన్నెపల్లి పంప్‌లు ఆన్ చేస్తే భద్రాచల రాముడి ఆలయం సహా 44 గ్రామాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. కేసీఆర్ ఇంట్లో ఒకరంటే ఒకరికి పడదు. బీజేపీతో హరీశ్ రావు మంతనాలు జరుపుతున్నారో, లేదో భద్రాచల రాముడిపై ఒట్టేసి చెప్పాలి. కారు పార్టీలో ఉంటావో లేదో కేసీఆర్‌పై ఒట్టేసి హరీశ్ రావు చెప్పాలి. తాటిచెట్టంత పెరిగినా ఆయనకు బుర్రలో గుజ్జు లేదు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తారని కేటీఆర్ చెల్లెలే చెబుతున్నారని తెలిపారు.

## నిర్ణీత గడువులోగా సర్ పక్రియ పూర్తి చేయాలి

### ఉప ఎన్నికల కమిషనర్ డా. పవన్ కుమార్ శర్మ

హైదరాబాద్,జూలై10 స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని భారత ఎన్నికల కమిషన్ సీనియర్ ఉప ఎన్నికల కమిషనర్ డా. పవన్ కుమార్ శర్మ సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న సర్ పక్రియపై పవన్ కుమార్ శర్మ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, జిహెచ్‌ఎంసి కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు(డిఇఓలు), ఓటరు జాబితా పరిశీలకులు పాల్గొన్నారు. సందర్భంగా పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, డిజిటలైజెషన్ పక్రియలను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో డిజిటలైజేషన్ పక్రియను మరింత వేగవంతం చేయాలని ప్రత్యేకంగా ఆదేశించారు. సర్ పక్రియలో అత్యుత్తమ పనితీరును కనబరిచిన జిల్లాల ఎన్నికల అధికారులతో కమిషన్ మాట్లాడి, వారు అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను తెలుసుకుంది. ఆ వ్యూహాలను ఇతర జిల్లాలు కూడా అమలు చేసి, ఎన్యూమరేషన్ పక్రియను పూర్తి చేసి చేయాలని ఆదేశించారు. దనంగా, రాష్ట్రవ్యాప్తంగా ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ, డిజిటలైజేషన్ పక్రియలను ప్రతిరోజూ నిర్దేశిరచిన లక్ష్యాల ప్రకారం పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారికి భారత ఎన్నికల కమిషన్ ఆదేశించింది. దీంతో ÷ూఎఖీ 2026 పక్రియను నిర్ణీత సమయంలో విజయవంతంగా పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించింది.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖ మంత్రిగా నువ్వు పనికిరావని మీ మామే నిన్ను పదవి నుంచి తీసివేసి సర్టిఫికెట్ ఇచ్చాడు కదా' అంటూ ఎద్దేవా చేశారు. రూ. 38 కోట్లతో తమ్మిడిహెట్టి ప్రాజెక్టు చేపట్టి కనీసం పూర్తి చేయలేక పోయారని మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో రూ. 20 కోట్లతో నిర్మిస్తున్న మోడల్ కాలనీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. బీఆర్ఎస్ నేతలపై, ముఖ్యంగా మాజీ మంత్రి హరీష్ రావుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కవిత ఆన్ రికార్డ్‌గా చెప్పిన 1400 కోట్ల కమిషన్ వ్యవహారాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. కనీసం మట్టి పరీక్షలు కూడా నిర్వహించకుండా, అధికారులు సూచించిన చోట కాకుండా ఐదు కిలోమీటర్ల దూరంలో, ఇసుకపై పునాది వేయడం వల్లే ప్రాజెక్టు కూలిపోతుందని సేఫ్టీ కంట్రోల్ ముందే హెచ్చరించినా బీఆర్ఎస్ వినలేదని ఉత్తమ్ మండిపడ్డారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ టీమ్ హెచ్చరించినా పట్టించుకోకుండా.. ఇప్పుడు కాంగ్రెస్‌పై నిందలు వేయడం సరికాదన్నారు. డ్యామ్ సేఫ్టీ అధికారులు నీటిని నిల్వ చేయొద్దని చెబుతున్నా.. బీఆర్ఎస్ నేతలు ఇంకా మోసపూరిత మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూర్యాపేటకు వస్తున్న నీళ్లు ఎస్సారెస్పీ స్టేజ్-2 ద్వారా వస్తున్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా కాళేశ్వరం నీళ్లు వదల్లేదని స్పష్టం చేశారు. తెలంగాణను అప్పులమయం చేసిన బీఆర్ఎస్ తప్పులను సరిదిద్దుతూ.. డ్యామ్ సేఫ్టీ అధికారుల సూచనల మేరకు ప్రాజెక్ట్ పనులను పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## గతంలో రైతుబంధు కోసం తిప్పించుకున్నారు

విక్రమార్క కొనియాడారు. ఇప్పటివరకు 74 లక్షల మంది రైతులకు, 1.45 కోట్ల ఎకరాల భూములకు గానూ మొత్తం రూ. 8,759 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించామన్నారు. అలాగే మహిళా సంక్షేమానికి కట్టుబడి కేవలం రెండున్నర ఏళ్లలోనే మహిళలకు రూ. 67,000 కోట్ల రుణాలను అందించామని, పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ రైతును రాజుగా చూస్తున్నామని భట్టి స్పష్టం చేశారు. మరోవైపు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు ఒక్కటి కూడా దెబ్బతినలేదని, కానీ బీఆర్ఎస్ నాయకులు రూ. 27,000 కోట్లతో అయిపోయే ప్రాజెక్టును రూ. 1,47,000 కోట్లకు పెంచి, కట్టక కట్టక కట్టిన కాళేశ్వరాన్ని కూల్చేశారని మండిపడ్డారు. హరీష్ రావు అబద్ధాలన్నీ ప్రోగేసి మాట్లాడుతున్నారని, బీఆర్ఎస్ చేసిన అప్పులు, వడ్డీలు కడుతూనే తాము ఉద్యోగుల బిల్లులు క్లియర్ చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ నాయకుల భవిష్యత్తు అయిపోయిందని, వారు మళ్లీ మాయమాటలతో ఊళ్లలోకి వస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని, తరిమి తరిమి కొడతారని భట్టి విక్రమార్క హెచ్చరించారు.

## మధిరలో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు

**డిప్యూటి సిఎం అభ్యర్థనతో సిఎం రేవంత్ అంగీకారం**

ఖమ్మం,జూలై10 ఖమ్మం జిల్లా మధిరలో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటుకు సిఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి మేరకు కాలేజీ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా భట్టి కోర్కెను అభినందించారు. పేదలు చదువుకునేందుకు కోరిన చిన్న కోర్కెగా అభివర్ణించారు. చింతకాని మండలం జగన్నాథపురంలో రైతు ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడి సభను ఉద్దేశించి ప్రసంగించారు. చివరలో భట్టి విక్రమార్క చేసిన విజ్ఞప్తి మేరకు కాలేజీ ఏర్పాటును అంగీకరించారు. ఈ సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, రామసాయం రఘురాం రెడ్డి, బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఇదే వేదిక నుంచి రతు భరోసా నిధుల విడుదలతో పాటు రైతులకు ఈ-పట్టాదార్ పాస్‌బుక్స్ జారీ చేసారు.1.44 లక్షల మంది రైతుల ఖాతాల్లో 1009.15 కోట్లు జమ చేశారు. తాజా విడుదలతో కలిపి రాష్ట్రంలో ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిన మొత్తం రైతు భరోసా సాయం రూ. 8,759 కోట్లకు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా సాగు చేస్తున్న రైతులకు ఆర్థికంగా అండగా నిలవడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిధులను ఎప్పటి కప్పుడు కేటాయిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సాయం ద్వారా ఇప్పటి వరకు దాదాపు 74 లక్షల మంది రైతులకు నేరుగా లబ్ది చేకూరింది. ఇందులో భాగం గా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.45 కోట్ల ఎకరాల సాగు భూములకు గానూ మొత్తం రూ. 7,750 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.


# గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజనింగ్

**సుమోటోగా మానవహక్కుల కమిషన్ కేసు**

నాగర్‌కర్నూలు,జూలై10 అమ్రాబాద్ మండలం, మన్ననూర్ గ్రామంలోని ప్రాజెక్టు గిరిజన సంక్షేమ బాలుర గురుకులంలో 26,27 మంది విద్యార్థులు అల్పాహారం తీసుకున్న అనంతరం అస్వస్థతకు గురైన ఘటనపై తెలంగాణ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా విచారణ చేపట్టింది. ఘటనకు దారితీసిన పరిస్థితులు, బాధిత విద్యార్థుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, విచారణ నివేదిక, ఆహారం మరియు తాగునీటి నమూనాల పరీక్ష ఫలితాలు, బాధ్యులపై తీసుకున్న చర్యలు, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చేపట్టిన నివారణ చర్యలపై సమగ్ర నివేదికను సమర్పించాలని నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్‌ను కమిషన్ ఆదేశించింది.

## ముస్తాబాద్‌లో బీ ఆర్ ఎస్ పార్టీ బీ ఎల్ ఏ ల తో సమావేశం





రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -10(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బీ ఆర్ ఎస్ పార్టీ బీ ఎల్ ఏ ల సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నేపథ్యంలో పార్టీ బీ ఎల్ ఏ లు అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ పార్టీకి ఎలాంటి నష్టం జరగకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని నాయకులు సూచించారు.

ఈ సందర్భంగా నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ, ప్రతి బూత్‌లో పార్టీ కార్యకర్తలు, బీ ఎల్ ఏ లు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియలో పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొని ఓటరు జాబితా పరిశీలనలో కీలక పాత్ర పోషించాలని అన్నారు.ఈ సమావేశంలో నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు , రాజన్న సిరిసిల్ల జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య , మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు ,ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, కొమ్ము బాలయ్య,సర్వర్ పాషా,ఏద్దండి నర్సింహా రెడ్డి ముస్తాబాద్ మండల పార్టీ నాయకులు, అన్ని గ్రామాల బీ ఎల్ ఏ లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణ పోలీస్ మీట్ స్పోర్ట్స్ లో రాణించిన శ్రీలత

- మూడు పతకాలు సాధింపు...



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 10 అక్షరం న్యూస్:

హైదరాబాద్ లోని మల్కాజ్గిరి కమిషనరేట్ పరిధిలో ఈనెల 7 నుండి 9 వరకు జరిగిన ఐదవ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ లో కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లో మహిళ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న కూరపాటి శ్రీలత మూడు పతకాలను సాధించింది. ఇందులో కాలేశ్వరం జోన్ నుండి రామగుండం కమిషనరేట్ గోదావరిఖని టూ టౌన్ పరిధిలోగల కమాన్ పూర్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కూరపాటి శ్రీలత యోగ ట్రెడిషనల్ లో గోల్డ్ మెడల్ ,యోగ ఆర్టిస్ట్ సింగిల్ లో సిల్వర్ మెడల్, యోగ రిత్విక్ పేర్ లో బ్రాంజ్ మెడల్, అలాగే యోగా ఆర్టిస్ట్ ఫెయిర్ మరొక బ్రాండ్ మెడల్ సాధించారు. ఇందులో కాలేశ్వరం జోన్ రాజన్న సిరిసిల్ల జోన్ భద్రాద్రి కొత్తగూడెం బాసర జోన్ యాదాద్రి జోన్ చార్మినార్ జోన్ జోగులాంబ జోన్ నుండి పోలీస్ క్రీడాకారులు పాల్గొన్నారు. పతకాలు సాధించిన వారికి మల్కాజ్గిరి పోలీస్ అధికారులు మెడల్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీలత గతంలో హర్యానాలో జరిగిన జాతీయస్థాయి పోలీస్ మీట్ లో రాణించి బ్రాంచ్ పథకాన్ని సాధించారు. పత కాలు సాధించిన సాధించిన శ్రీలతను పలువురు అభినందించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ పైన బీ ఎల్ ఏ 2లకు అవగాహన సదస్సు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -10(అక్షరం న్యూస్ )

భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యం లో ఎస్ ఐ ఆర్ పై బీ ఎల్ ఏ 2 లకు అవగాహన సదస్సు ను మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పార్టీ శ్రేణులు ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో చురుగ్గా పాల్గొని స్థానిక ఓటర్ల జాబితా ను పటిష్టం చేస్తూ ఎన్యూమరేషన్ ఫారం లు తప్పుగా నింపకుండా బబీ ఎల్ ఓ లతో పార్టీ బీ ఎల్ ఏ 2 లు సహకరిస్తూ ప్రజలతో సమన్వయం చేయాలన్నారు ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి, చిట్నేని శ్రీనివాస్ రావు, బాధ నరేష్, కామెటికారి పద్మ, దొరగండ్ల చంద్రశేఖర్, వినయ్, అనిల్ మెంగని, పల్లె తిరుపతి, నరసింహ చారి,లింగం, సునీల్, ప్రవీణ్, శ్యామ్, అజయ్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# మైనింగ్ రక్షణ చర్యల్లో రాజీ పడేది లేదు





- **సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ ) కె. వెంకటేశ్వర్లు.**

మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ జూలై 10/అక్షరం న్యూస్ -:

మందమర్రి పట్టణంలోని ఇల్లందు క్లబ్‌లో శుక్రవారం బెల్లంపల్లి మరియు మందమర్రి ఏరియాల 24వ వార్షిక త్రైపాక్షిక భద్రత సమీక్షా సమావేశం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్) కె. వెంకటేశ్వర్లు, డీఎంఎస్ అధికారులతో కలిసి ఇల్లందు క్లబ్ ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సమావేశంలో డీఎంఎస్ (మైనింగ్) సాగేష్ కుమార్, డీడీఎంఎస్ (మైనింగ్) దీపక్ కుమార్ ప్రభాకర్, డీడీఎంఎస్ (ఎలక్ట్రికల్) కోమల్ చౌదరి, మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ, బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం. రమేష్, కార్పోరేట్ సేఫ్టీ జీఎం సాయిబాబు, మందమర్రి ఏరియా గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, గోలేటి ఏరియా ఏ.ఐ.టి.యూ.సి బ్రాంచ్ సెక్రటరీ ఎస్. తిరుపతి తదితరులు పాల్గొన్నారు. సింగరేణి మరియు డీజీఎంఎస్ గీతాల ప్రదర్శన అనంతరం అందరితో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. గని ప్రమాదాలలో మృతిచెందిన అమర కార్మికులకు సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీఎంఎస్ (మైనింగ్) సాగేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి భూగర్భ గనులు మరియు వివిధ విభాగాలలో రక్షణ సూత్రాలను తప్పనిసరిగా పాటిస్తూ ఉత్పత్తి సాధించాలని సూచించారు. మందమర్రి ఏరియాలో ప్రమాదాల శాతాన్ని 'జీరో పర్సంటేజ్' కు తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై కృషి చేయాలన్నారు. ఓపెన్ కాస్ట్, భూగర్భ గనుల్లో ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యంత కీలకమైన ప్రదేశాలలో అనుభవజ్ఞులైన, నిష్ణాతులైన ఉద్యోగులను మాత్రమే విధుల్లో నియమించాలని స్పష్టం చేశారు. అలాగే కార్మికుల వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణపై కూడా యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని హితవు పలికారు.సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్) కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సింగరేణిలో రక్షణ చర్యలపై యాజమాన్యం ఎక్కడా రాజీ పడకుండా, పకడ్బందీగా వ్యవహరిస్తోందని తెలిపారు. ఉద్యోగులు, అధికారులు సమన్వయంతో, కలిసికట్టుగా రక్షణ సూత్రాలు పాటిస్తూనే నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను విజయవంతంగా సాధిస్తున్నారని కొనియాడారు. కార్పొరేట్ సేఫ్టీ జీఎం సాయిబాబా మాట్లాడుతూ, సింగరేణి వ్యాప్తంగా రక్షణపై ఉద్యోగులకు, అధికారులకు ఎప్పటికప్పుడు అవగాహన సదస్సులు కల్పిస్తున్నామని చెప్పారు. ప్రతి గనిలో పనిచేస్తున్న చివరి ఉద్యోగి వరకు 'సేఫ్టీ ఆపరేటింగ్ ప్రొసీజర్స్' (రక్షణ నియమావళి) స్పష్టంగా తెలిసేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

సమావేశంలో పాల్గొన్న కార్మిక సంఘాల నాయకులు గనుల్లో రక్షణ ఏర్పాట్లపై తాము తీసుకుంటున్న చొరవను డీజీఎంఎస్ అధికారులకు వివరించారు. గనుల్లో కార్మికుల భద్రతను మరింత మెరుగుపరచడం కోసం అధునాతన యంత్రాలు, నూతన సాంకేతికతను పెద్ద ఎత్తున వినియోగించుకోవాలని యాజమాన్యానికి సూచించారు. దీనిపై సింగరేణి అధికారులు సానుకూలంగా స్పందిస్తూ రక్షణ చర్యల్లో కార్మిక సంఘాలు ఇచ్చిన విలువైన సూచనలను ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ విస్తృత స్థాయి రక్షణ సమీక్షా సమావేశంలో బెల్లంపల్లి రీజియన్ జీఎం సేఫ్టీ రఘు కుమార్, జీఎం (రెస్క్యూ) శ్రీనివాస్ రెడ్డి, సి.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ (మందమర్రి) ఎస్. రమేష్, ప్రెసిడెంట్ (బెల్లంపల్లి) ఎం.నరేందర్, ఏరియా ఏజెంట్లు, గని మేనేజర్లు, వివిధ విభాగాల అధిపతులు, సేఫ్టీ ఆఫీసర్లు, యూనియన్ ప్రతినిధులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు మరియు పెద్ద సంఖ్యలో అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అబద్ధపు ప్రచారాలతో ప్రజలను మోసం చేయలేరు

- **ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గత ప్రభుత్వం తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిందని, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తోందని రామగుండం శాసనసభ్యుడు మక్కాన్సింగ్ అన్నారు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజల మద్దతు పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ఉద్దేశంతో టిఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు సింగరేణి బొగ్గు అంశం, కన్నెపల్లి అంశాలపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసి, దోపిడీకి గురిచేసిన చరిత్ర గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వానిదేనని ఆరోపించారు.మెడికల్ దందా ద్వారా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు కోట్ల రూపాయలు దోచుకున్న వ్యవహారంలో గత ప్రభుత్వ హయాంలోనే విజిలెన్స్ విచారణ జరిపి అరెస్టులు చేసిన విషయాన్ని ప్రజలు మరిచిపోలేదన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి



ప్రస్తుత ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.భారత రాష్ట్ర సమితి చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో గడీల పాలన ఉంటే, ప్రస్తుతం ప్రజల కోసం పనిచేసే ప్రజాపాలన కొనసాగుతోందని పేర్కొన్నారు.రామగుండం నియోజకవర్గంలో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో అనేక కార్యక్రమాలను చేపడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు.ఈ సమావేశంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పోరేటర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సచ్‌దేవా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ





జ్యోతినగర్, జూలై 10: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్‌టీపీసీలోని సచ్‌దేవా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సలహాదారు, మనోవిజ్ఞాన శాస్త్రంలో స్నాతకోత్తర పట్టభద్రురాలు, బహుళజాతి సంస్థల్లో మూడు దశాబ్దాలకు పైగా అనుభవం కలిగిన ఉమా మహేశ్వరి శిక్షణ అందించారు. విద్యార్థుల మనస్తత్వాన్ని అర్థం చేసుకోవడం, సమర్థవంతమైన బోధనా విధానాలు, తరగతి గది నిర్వహణ, సంభాషణ నైపుణ్యాల మెరుగుదల, సానుకూల విద్యా వాతావరణ నిర్మాణం వంటి అంశాలపై ఆమె సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే తన అనుభవాలను, ఆచరణాత్మక సూచనలను ఉపాధ్యాయులతో పంచుకొని వారిని ఉత్తేజపరిచారు.

కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గ్యాన్ చంద్ , ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాల అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమం ఆసక్తికరంగా సాగి పాల్గొన్న వారందరి ప్రశంసలను అందుకుంది.

ఉమా మహేశ్వరి అందించిన విలువైన సూచనలు, ప్రేరణాత్మక ప్రసంగం, శిక్షణా విధానం తమ వృత్తి నైపుణ్యాల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

కార్యక్రమం ముగింపులో ప్రధానోపాధ్యాయుడు జియన్ చంద్ ఉమా మహేశ్వరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులను అభినందించారు.

## కేజీబీవీ విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ




మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ జులై 10/అక్షరం న్యూస్ –:

మందమర్రి మండలం లోని కేజీబీవి పాఠశాల శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను మండల విద్యాధికారి రాథోడ్ రమేష్ అందించారు. ఈకార్యక్రమంలో కేజీబీవీ ఎస్ ఓ సునీత, ఐకెపి ఎపిఎం జి చంద్రశేఖర్, ఆర్పి చారి, మెప్మా టి.ఎం.సి ఏనుగు రఘురామ్, ఎం ఎస్ కోఆర్డినేటర్ శ్యామ్, సిఆర్పి రామచందర్ పాఠశాల సిబ్బంది విద్యార్థునులు పాల్గొన్నారు.

## రాజాపూర్‌లో ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి 22వ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

- **వేడుకల్లో పాల్గొన్న మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్**



రామగిరి, పెద్దపల్లి జిల్లా, జూలై 10 (అక్షరం న్యూస్):

రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం 22వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ నరహరి సంతోష్, గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి--కొమురయ్య ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు వైభవంగా జరిగాయి.ఉదయం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అర్చనలు, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి--కొమురయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి మహానైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.గ్రామానికి చెందిన ఉగ్గె లక్ష్మి--శంకరయ్య, కాసేటి నగేష్ దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి. ఇటువంటి ఉత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యంతో పాటు ఐకమత్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ పుల్లెల సతీష్, మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క--కొమురయ్య, సర్పంచులు కొండవేన దివ్య సుధాకర్, ఇల్లందుల సంజీవ్, వీరగొని రమాదేవి--శ్రీనివాస్, రాజాపూర్ వార్డు సభ్యులు శేషికుమార్, పుల్లెల సుజాత, పుట్ట లక్ష్మి, ఎం.డి. హ్యాపీజ్, మాజీ ఉపసర్పంచ్‌లు ఉగ్గె కుమార్, నూనేటి లింగయ్య, గ్రామ పెద్దలు పుల్లెల సురేష్, కలవేన అభిలాష్, గరిగంటి సంపత్, నూనేటి అంజి, ఉగ్గె ప్రశాంత్, పాశం కొమురయ్య, కన్నూరి కిరణ్, మంథని కుమార్, వేముల ప్రశాంత్ తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అపోహలు వీడి.. నేత్రదానం చేయండి..!

- **మాజీ ఎమ్మెల్యే కాశిపేట లింగయ**



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నేత్రదానంపై ఉన్న అపోహలను వీడి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మాజీ ఎమ్మెల్యే కాశిపేట లింగయ్య పిలుపునిచ్చారు. గోదావరిఖని దుర్గానగర్‌కు చెందిన మాజీ కౌన్సిలర్ మంథని రాజయ్య సతీమణి, జనసేన పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జి మంథని సంపత్‌కుమార్ తల్లి వెంకటలక్ష్మి ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. తీవ్ర విషాదంలోనూ కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను దానం చేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం వారి నివాసంలో నిర్వహించిన నేత్రదాత సంస్మరణ సభలో సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు ఆధ్వర్యంలో నేత్రదాత కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే కాశిపేట లింగయ్య అభినందన పత్రం అందించారు. ఈ సందర్భంగా కాశిపేట లింగయ్య మాట్లాడుతూ, తల్లిని కోల్పోయిన బాధలోనూ ఆమె నేత్రాలను దానం చేసి మరో ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపిన కుటుంబ సభ్యుల నిర్ణయం ఆదర్శనీయమని ప్రశంసించారు. సమాజంలో నేత్రదానంపై ఇంకా ఉన్న అపోహలను తొలగించి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా నేత్రదానానికి ముందుకు రావాలని ఆయన కోరారు. నేత్రదానం ద్వారా మరణానంతరం కూడా ఇతరులకు చూపును ప్రసాదించే మహోన్నత అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జర్నలిస్ట్ యూనియన్ ఎథిక్స్ కమిటీ కో కన్వీనర్ పందిళ్ళ శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ మృతి పట్ల బీ ఆర్ ఎస్ నాయకుల సంతాపం





రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్ /జులై 10(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలంలోని చిప్పలపల్లి గ్రామ సర్పంచ్ మాచెట్టి లక్ష్మణ్ అకాల మరణం తీవ్ర విషాదాన్ని కలిగించింది. వారి మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ,శుక్రవారం ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సమావేశమై రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, లక్ష్మణ్ ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన ప్రజాప్రతినిధి అని కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. లక్ష్మణ్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో నాఫ్స్కాబ్ చైర్మన్‌లికొండూరు రవీందర్ రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తోట అగయ్య , ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు,మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టీపీసీ తెలంగాణ ప్రాజెక్టులో ఆధునిక రైల్వే భద్రతా వ్యవస్థ ప్రారంభం





జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: ఎన్‌టీపీసీ తెలంగాణ ప్రాజెక్టులో రామగుండం ఎంజీఆర్ రైల్వే నెట్‌వర్క్‌లో ఇప్పటికే అమలులో ఉన్న రూట్ రిలే ఇంటర్‌లాకింగ్ వ్యవస్థతో అనుసంధానించిన సిగ్నల్, టెలికమ్యూనికేషన్ ఇంటర్‌లాక్డ్ లెవల్ క్రాసింగ్‌లను నిర్ణీత నాన్–ఇంటర్‌లాకింగ్ కాలంలో విజయవంతంగా ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకొచ్చారు.నూతనంగా ఏర్పాటు చేసిన లెవల్ క్రాసింగ్‌లను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రామగుండం, తెలంగాణ) చందన్ కుమార్ సమంత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రధాన మహా ప్రబంధకుడు (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) ముకుల్ రాయ్, రామగుండం మహా ప్రబంధకుడు (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) మనీష్ అగర్వాల్, తెలంగాణ మహా ప్రబంధకుడు (ప్రాజెక్టులు) బినోయ్ జోస్‌తో పాటు టీఎస్, మానవ వనరులు, నీర్, ఈఈడీ, సీసీడీ, ఎఫ్‌టీ, ఎంజీఆర్, భద్రత, బొగ్గు నిర్వహణ విభాగాల అధికారులు, వివిధ శాఖల అధిపతులు పాల్గొన్నారు.ఈ నూతన వ్యవస్థ అమలుతో ఎంజీఆర్ రైల్వే నెట్‌వర్క్‌లో రైలు రాకపోకల భద్రత మరింత బలోపేతం కానుంది. అలాగే తెలంగాణ రెండో దశ నిర్మాణ పనులకు, ఆపరేషన్ మరియు నిర్వహణకు సంబంధించిన రైలు రవాణా మరింత సులభంగా, అంతరాయం లేకుండా కొనసాగేందుకు వీలు కలుగుతుంది. సిగ్నల్, టెలికమ్యూనికేషన్ ఇంటర్‌లాక్డ్ లెవల్ క్రాసింగ్‌ల ఏర్పాటు ద్వారా రైలు రాకపోకల నిర్వహణ సామర్థ్యం పెరగడంతో పాటు నిర్వహణ విశ్వసనీయత కూడా మెరుగుపడుతుందని అధికారులు తెలిపారు. అత్యాధునిక రైల్వే మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చి సురక్షితమైన, సమర్థవంతమైన, విశ్వసనీయమైన విద్యుత్ కేంద్ర కార్యకలాపాల నిర్వహణకు ఎన్‌టీపీసీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.





## ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థుల సంఖ్య తగ్గడం పైన విద్యా శాఖ దృష్టి సారించాలి

- **మెంగని మనోహర్**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై –10(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల కేంద్రం లోని జడ్పీ హెచ్ ఎస్ పాఠశాల లో ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య తగ్గడం ఆందోళన కలిగిస్తుంది అని బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, బీసి సంఘము రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్ ఆందోళన వ్యక్తం చేసాడు.గడచిన విద్యా సంవత్సరము బాలుర, బాలికల పాఠశాల కలసి ఉన్నప్పుడు సంఖ్య పెరిగింది అని ప్రస్తుతం సుమారు 52మంది విద్యార్థుల సంఖ్య తగ్గింది అని అన్నారుప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలో పేతం చేస్తాం అని పదేపదే చెబుతున్నప్పటికీ, కనిపి స్తున్న వాస్తవాలు మాత్రం దీనికి విరుద్ధంగా ఉన్నాయన్నారు . నిజమైన బలోపేతం అంటే పిల్లల సంఖ్య పెరగాలని


సరైన దృష్టి సారించక సంఖ్య తగ్గుతుంది అని ఆవేదన వ్యక్తం చేసాడు.విద్యార్థుల సంఖ్య తగ్గడానికి గల కారణాలపై సమగ్ర అధ్యయనం చేయాలని కోరారు దీని పైన జిల్లా విద్యా శాఖ అధికారులు దృష్టి సారించాలని కోరారు.

## నిర్ణీత కాల వ్యవధిలో సర్ ప్రక్రియ పూర్తి చేయాలి



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నిర్ణీత కాల వ్యవధిలో సర్ ప్రక్రియ పూర్తి చేసేందుకు సూపర్ వైజర్లు, సంబంధిత సిబ్బంది మరింత కృషి చేయాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. సర్ తో పాటు వివిధ అంశాలపై నగర పాలక సంస్థ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమీషనర్ జె.అరుణ శ్రీ తో కలిసి శుక్రవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ ప్రక్రియ పలు పోలింగ్ స్టేషన్ లలో పురోగతిలో లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్ణీత కాల వ్యవధిలో ప్రక్రియపూర్తి చేయడానికి ఒక ప్రణాళిక రూపొందించుకొని పని చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),కమీషనర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ ఈ నెల 18 లోపు సర్ ప్రక్రియ వంద శాతం పూర్తి చేయడానికి బి ఎల్ ఓ లతో పాటు వార్డు అధికారులకు,సహాయకులకు కూడా మల్టిపుల్ లాగిన్స్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఆన్ లైన్ లో నమోదు చేయడంతో పాటు ఫారాలను భర్తీ చేయడంలోనూ ఓటర్లకు సహకరించాలని కోరారు. సర్ కు సశీబందించి హెల్ప్ డెస్క్ సేవలు కూడా అందించాలని అన్నారుఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి, ఎ సి పి శ్రీహరి, సెక్రెటరీ మహేశ్వర రెడ్డి, టి పి ఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

- మండలంలో పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీఓ శైలజారాణి సమీక్షా సమావేశం



రామగిరి, పెద్దపల్లి జిల్లా, జూలై 10 (అక్షరం న్యూస్):
రామగిరి మండలంలో పంచాయతీ కార్యదర్శులతో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక ( జిపిసిడిపి ) రూపకల్పన, చేయూత పెన్షన్లకు 100 శాతం ఫోటో ఆథెంటికేషన్, ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్, వర్షాకాలంలో అంటువ్యాధుల నివారణ చర్యలు, నాలుగు రకాలుగా చెత్త వేరు చేసే విధానంపై అవగాహన, జలసిరి కార్యక్రమం, వనమహోత్సవం, 'సార్ ' కార్యక్రమంలో హెల్ప్‌డెస్క్‌ల ఏర్పాటు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శైలజరాణి మాట్లాడుతూ ప్రతి కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ప్రభుత్వ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, పచ్చదనం, ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రదీప్, ఎంపీవో సమ్మిరెడ్డి, ఎంఈఓ కొమురయ్య, హెల్త్ సూపర్‌వైజర్‌తో పాటు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మందమర్రి మండల సిపిఐ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/జూలై 10/ అక్షరం న్యూస్ –:
ముందమర్రి మండల సిపిఐ నూతన కమిటీని శుక్రవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు కాదండి సాంబయ్య అధ్యక్షతన సీపీఐ మందమర్రి మండల సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ హాజరై పార్టీ నిర్మాణం, ప్రజా ఉద్యమాల బలోపేతంపై దిశానిర్దేశం చేశారు. అనంతరం 13 మంది సభ్యులతో కూడిన మండల కార్యవర్గం, 21 మంది సభ్యులతో కూడిన మండల కౌన్సిల్‌ను ఏకగ్రీవంగా ఆమోదించి, సీపీఐ మందమర్రి నూతన మండల కమిటీని ప్రకటించారు. మండల కార్యదర్శిగా వనం సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా తాళ్లపల్లి వీరయ్య, కోశాధికారిగా బండారి రాజేశం, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రోడ్డ నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరిస్తూ పోరాటాలను మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత, మహిళల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పార్టీ సిద్ధాంతాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఇప్పకాయల లింగయ్య, జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, నక్క వెంకట్ స్వామి, మామిడి గోపి, మహిళా నాయకురాలు రొడ్డ తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ మండల లో విద్యాసంస్థలు బంద్ విజయవంతం




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై –10(అక్షరం న్యూస్ )
రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ముస్తాబాద్ లో విద్యాసంస్థల బంద్ విజయవంతంగా అయ్యింది. ముస్తాబాద్ మండల కేంద్రంలో ప్రైవేట్, ప్రభుత్వ,పాఠశాలలు,, కళాశాలలు, బందు చేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నర సంవత్సరాలు అవుతున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించమంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం బాధాకరమైన అన్నారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్ గా చేసి పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరోపించారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఫీజు నియంత్ర చట్టాన్ని అమలు చేసి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను అరికట్టాలని వారి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయండి డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వ విద్య విద్యార్థులకు తల్లిదండ్రులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏఐఎస్ఎఫ్ నాయకులు నీరిటి పూర్ణచంద్,నల్ల అక్షయ్, బందల అమర్, బోదాసు శివ బన్నీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సందర్శనలో దీర్ఘకాలిక సమస్యలు కూడా పరిష్కరిస్తున్నాం.....





- **మేయర్ మహంకాళి స్వామి**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న దీర్ఘకాలిక సమస్యలను కూడా వార్డు సందర్శనలో పరిష్కరిస్తున్నట్లు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. వార్డు సందర్శనలో భాగంగా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) ,, కమిషనర్ జె. అరుణ శ్రీ తో కలిసి శుక్ర వారం 23 డివిజన్ ప్రగతి నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రగతి నగర్ కాలువ నుండి ప్రవహిస్తున్న నీరు ఎన్ టి పి సి ప్రహరీ గోడ ప్రక్కన కొన్ని ఏండ్లుగా నిలిచి పోయి ఉన్న విషయాన్ని స్థానిక కార్పొరేటర్ బెంద్రం సునీతా రాజిరెడ్డి ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మేయర్ ఆదేశాలతో జె సి బి యంత్రాలు , బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో చెట్ల గుబుర్లన్నీ తొలగించి కాలువ శుభ్రం చేశారు. ఎన్ టి పి సి పిటిఎస్ లోపలి వైపు ఉన్న ఉన్న డ్రెయిన్ లోకి ఈ నీరు వెళ్ళేలా చేశారు. మేయర్ , కమిషనర్ పి టి ఎస్ లోపలకు వెళ్ళి ఈ కాలువకు అనుసంధానంగా ఉన్న అక్కడి కాలువ కూడా శుభ్రం చేసి తట్టుకున్న వ్యర్థాలను తొలగించడంతో నిలువ ఉన్న నీరు ప్రవహించడం ప్రారంభమై కొన్ని ఏళ్లుగా ఇంకిపోవడం తప్పా మరో మార్గం లేని కాలువకు మోక్షం లభించింది. మేయర్ , కమిషనర్ తీసుకుకున్న చొరవతో ప్రగతి నగర్ నుండి వస్తున్న కాలువ ఏ ఆటంకం లేకుండా సాఫీ గా ప్రవహిస్తుండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు . అనంతరం మేయర్ మాట్లాడుతూ కాలువ కు ఎన్ టి పి సి అధికారులు ఏర్పాటు చేసిన గ్రిల్స్ కు ప్లాస్టిక్ చెత్త తట్టుకొని కాలువ పూడుక పోయి ఎవరూ పట్టించుకొకపోవడంతో నీరు అలాగే నిలిచి ఉందని తద్వారా వర్షాకాలంలో ప్రగతి నగర్ ఇళ్ల లోకి నీరు వచ్చేవని అన్నారు. మరో సారి కాలువ పూడుక పోకుండా పైపులు వేయించే ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారని అన్నారు. ప్రస్తుతం రామగుండం నగర పాలక సంస్థ చేపట్టిన పూడిక తొలగింపు చర్యల కారణంగా వర్షాకాలంలో నీళ్ళు లోకి వచ్చే ప్రమాదం తప్పిందని అన్నారు . నగర ప్రజలు కూడా సహకరించి ప్లాస్టిక్ బాటిల్లు , చెత్త కాలువల్లో పడ వేయవద్దని , మున్సిపల్ వాహనానికి అందించాలని కోరారు. ఈ కాలువ సాఫీగా ప్రవహించడానికి ఎన్ టి పి సి అధికారులు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , టి పి ఎస్ నవీన్ , జూనియర్ అసిస్టెంట్ చంద్రా రెడ్డి , సానిటరీ జవాన్ సంపత్ , ఎకో వారియర్స్ కన్సల్టెన్సీ బృంద సభ్యులు స్వరూప్ , మహేంద్ర , వాటర్ సప్లయ్ సూపర్ వైజర్ శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## అసిస్టెంట్ హెల్పర్ కుటుంబానికి భరోసా కల్పించిన తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ -- రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై –10(అక్షరం న్యూస్ )
గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన బొప్ప సుధాకర్, అసిస్టెంట్ హెల్పర్ కుటుంబ సభ్యులను తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ నాయకులు శుక్రవారం పరామర్శించారు.
ఈ సందర్భంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి రూ. 50,000 వేల విలువైన ఫిక్స్డ్ బాండ్ ను అందజేసి అండగా ఉంటామని భరోసా కల్పించారు.
ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కర్నాల అనిల్ కుమార్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నర్ర శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర మల్లేశం, ట్రెజరర్ రాంబాబు, ఉపాధ్యక్షులు సత్యం, ఆర్గనైజింగ్ సెక్రటరీలు సతీష్, కిషన్, జిల్లా ఓబీ సభ్యులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కోల్ శాంప్లింగ్ మజ్దూర్ భర్తీ కోసం రాత పరీక్ష



రామగిరి( పెద్దపెల్లి జిల్లా) జులై 10 అక్షరం న్యూస్:
సింగరేణి రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లో ఖాళీగా ఉన్న 01 కోల్ శాంప్లింగ్ మజ్దూర్ క్యాటగిరి –1 పోస్టు ఎంపిక కొరకు శుక్రవారం స్థానిక జి.వి.టి.సి నందు అభ్యర్థులకు రాత పరీక్షను నిర్వహించడం జరిగింది. ఇట్టి పోస్టుల కొరకు 60 మంది అర్హత గల ఉద్యోగులకు హాల్ టికెట్లను జారి చేయగా 55 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరైనారు. పరీక్ష నిర్వహణను ఎస్వోటు జియం, కన్వీనర్ యం. రామ్మోహన్ పర్యవేక్షించారు. పరీక్ష ఫలితాలను సాయంత్రం జి.యం కార్యాలయం, జీవిటిసి నందు ప్రకటించారు. ఇట్టి పరీక్ష నిర్వహణలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, నాణ్యత విభాగాధిపతి యం.డి.ఆసిఫ్ యాసిన్, జి.వి.టి.సి.మేనేజర్ సుజీత్, అధికారులు ఆర్.రాజేశ్వరి, పి.రాజేశం, రవిచంద్ర, ప్రీతి ఇతర అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగేపల్లిలో భారీ కెనాల్ శుభ్రపరిచిన సర్పంచ్ దివ్య సుధాకర్ యాదవ్



రామగిరి, పెద్దపల్లి జిల్లా, జూలై 10 (అక్షర న్యూస్): రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంలో గ్రామ ప్రజల సౌకర్యార్థం, ప్రభుత్వ పాఠశాల వెనుక ఉన్న భారీ కెనాల్‌లో పేరుకుపోయిన చెత్తాచెదారం, డ్రైనేజీ వ్యర్థాలు, పూడికను జేసీబీ సహాయంతో శుక్రవారం పూర్తిస్థాయిలో తొలగించారు. ఈ పనులకు గ్రామ సర్పంచ్ కొండవెన దివ్య సుధాకర్ యాదవ్ స్వయంగా పర్యవేక్షణ చేశారు. కెనాల్‌లో చెత్త, పూడిక పేరుకుపోవడంతో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడటంతో పాటు వర్షాకాలంలో దోమలు, పాముల బెడద పెరిగే అవకాశం ఉందని గుర్తించి ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం నెలకొనేలా, వర్షపు నీరు సజావుగా వెళ్లేలా అవసరమైన చర్యలు నిరంతరం కొనసాగిస్తామని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న, 5వ వార్డు సభ్యులు గొల్లపల్లి సాహిత్య నరేష్, 9వ వార్డు సభ్యులు రామిండ్ల గోపాలకృష్ణ, సీనియర్ నాయకులు గొల్లపల్లి రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై –10(అక్షరం న్యూస్ )
ముస్తాబాద్ మండల కేంద్రం లోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జెల రాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు మండల తాజామాజీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి , ఆత్మ కమిటీ చెర్మెన్ కొండం రాజిరెడ్డి, రాష్ట్ర నాయకలు కనమెని చక్ర ధర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. కేకే మహేందర్ రెడ్డి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,మార్కెట్ కమిటీ,ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం



ఓదెల/ పెద్దపల్లి జులై 10(అక్షరం న్యూస్)

ప్రభుత్వ ఉద్యోగం అంటేనే ఒక గడియారం లాంటిదని ఎక్కడికి బదిలీ చేస్తే అక్కడికి వెళ్లి విధులు నిర్వహించడమే తమంతని నన్ను ఇంతగా ఆదరించి కుటుంబ సభ్యులుగా చూసుకున్న అందర్నీ వీడుతున్నందుకు బాధగా ఉందని రికార్డు అసిస్టెంట్ ఉమామహేశ్వర అన్నారు ఈ సందర్భంగా ఓదెల ప్రభుత్వ పాఠశాలలో రికార్డు అసిస్టెంట్ గా గత ఐదు సంవత్సరాలు పాఠశాలలో రికార్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తూ. అందరి మన్నలను పొందిన ఉమామహేశ్వర్ బదిలీపై అప్పన్న పేటకి వెళ్లిన సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వి.పద్మ ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర్ ను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఉమామహేశ్వర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు నన్ను ఇంతగా ఆదరించిన మీ అందరిని వదిలిపెట్టి వెళ్లడం చాలా బాధాకరమని అన్నారు ఏ సమస్య వచ్చినా తన కుటుంబ సభ్యుడిగా తనను ఆదరించడం జరిగిందని ఈ పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలని అన్నారు ప్రభుత్వం ఎక్కడికి బదిలీ చేస్తే అక్కడికి వెళ్లడం బాధ్యత అని అన్నారు అదేవిధంగా ఉమామహేశ్వర స్థానంలో జిల్లా పరిషత్ పెగడపల్లి నుండి లాలు. ఈ పాఠశాలకు రావడం జరిగిందని తనకు కూడా నాలాగే ఆదరించి ఆప్యాయతతో కలిసి పనిచేయాలని ఎక్కడ ఉన్నా ఉద్యోగరీత్యా బాధ్యతగా వ్యవహరించడం చాలా ముఖ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి వి పద్మ సి ఆర్ పి ఓంకార్ తోపాటు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అంగన్వాడి చిన్నారులకు ఏకరూప దుస్తుల పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం /అశ్వరావుపేట / జూలై 10 / అక్షరం న్యూస్ :- అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ నాయకురాలు అలేఖ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కట్టా సింధుజ చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేశారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుపేద కుటుంబాల చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం వారి శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు.

గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారం నాణ్యమైనదని, పిల్లల్లో పోషకాహార లోపాలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అంగన్వాడీ సేవలను ప్రతి అర్హ కుటుంబం తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ జాఫియా, అంగన్వాడీ టీచర్ నాగమణి, తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆప్యాయ వాతావరణంలో జరిగింది.

## గ్యార శారద కు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జులై 10 :



మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన గ్యార శారద మృతిచెందగా జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారు జోడు రాంబాబు,జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె మహేందర్ రెడ్డివారి నివాసానికి చేరుకుని శారద పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోకల శ్రీనివాస్, ఉపసర్పంచ్ చింత నరేష్, వార్డు సభ్యుడు ఉప్పలయ్య, యువజన అధ్యక్షుడు చింత హరీష్, గ్యార నాగరాజు, చింత ఎల్లస్వామి, కాసర్ల లక్ష్మయ్య, దోరగాళ్ల పర్వతాలు, జోగు కుమార్, సుద్దాల నరేష్, జోగు శ్రీకాంత్, గ్యార మహేష్, చింత



గణేష్‌తో పాటు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని గ్యార శారద గారికి తమ ఘన నివాళులు అర్పించారు.

# సింగరేణి అధికారుల నిరాహార దీక్షకు యాదవ ఉద్యోగుల సంఘం సంఘీభావం

- అధికారుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి, యాజమాన్యానికి విజ్ఞప్తి.



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 10 అక్షరం న్యూస్

ఆర్జీ–3 ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట సింగరేణి అధికారులు చేపట్టిన నిరాహార దీక్షకు సింగరేణి యాదవ ఉద్యోగుల సంఘం శుక్రవారం సంఘీభావం ప్రకటించింది. సంఘం నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి అధికారులకు పూలమాలలు వేసి తమ పూర్తి మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధిలో అధికారులు, కార్మికులు, ఉద్యోగులు అందరూ ఒకే కుటుంబ సభ్యులని, సంస్థ పురోగతిలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని పేర్కొన్నారు. అధికారులు లేవనెత్తిన న్యాయమైన సమస్యలను యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా చర్చల ద్వారా పరిష్కరించాలని కోరారు. సింగరేణి సంస్థలో అధికారులు కుటుంబానికి తండ్రిలాంటి వారని, వారి అనుభవం, నాయకత్వం, మార్గదర్శకత్వంతోనే సంస్థ సమర్థవంతంగా ముందుకు సాగుతోందన్నారు. అలాంటి అధికారులు నిరాహార దీక్ష చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు మరింత జఠిలం కాకముందే సానుకూల దృక్పథంతో చర్చలు జరిపి, సంస్థకు ఎలాంటి నష్టం కలగకుండా వెంటనే పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. దీక్షలో పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ, తమ డిమాండ్లు పూర్తిగా న్యాయమైనవేనని, సంస్థ ప్రయోజనాలు, ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని శాంతియుతంగా నిరాహార దీక్ష చేపట్టామని తెలిపారు. ప్రభుత్వం, యాజమాన్యం వెంటనే స్పందించి చర్చలకు ముందుకు వచ్చి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యాదవ ఉద్యోగుల సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అధికారుల నిరాహార దీక్షకు పూర్తి సంఘీభావం ప్రకటించారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు లేవా...?

- అంతా మా ఇష్టం అంటున్న శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్..!
- ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు అంటే అంగట్లో సరుకులా..?




శేరిలింగంపల్లి జోనల్ సుఫల అక్షరం ప్రతినిధి: శేరిలింగంపల్లి మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. కాసులకు కక్కుర్తిపడి బిల్డర్లకు వత్తాసు పలుకుతున్న జిహెచ్ఎంసి అధికారులు, జి ప్లస్ 2 కు అనుమతి తీసుకుని 6, 7 ఫ్లోర్లు నిర్మాణం చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు, టెలికంనగర్, నల్లగండ్ల, కొండాపూర్, గోపనపల్లి, గచ్చిబౌలి, మాదాపూర్, శ్రీరామ్ నగర్, ప్రభుపాద తదితర ప్రాంతాల్లో అడ్డు అదుపు లేకుండా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఈ నిర్వాహకానికి ప్రత్యక్ష సాక్షులు జిహెచ్ఎంసి అధికారులు అని ప్రజలు నమ్ముతున్నారు. ఇక జిహెచ్ఎంసి లో పనిచేస్తున్న చైన్మెన్లు బిల్డర్లకు వత్తాసు పలుకుతూ తమకు అందినకాడికి దండుకొని పబ్బం గడుపుతున్న నేపథ్యం. ఇక ఓసీలు (ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల) జారీచేసి సీజ్ చేసిన బిల్డింగులను పునర్నిర్మించే దిశగా అధికారలే దారి చూపిస్తున్నారు. తాత్కాలికంగా బిల్డింగ్ సీజ్ చేసి పని ఆపుతున్నారు, అనంతరం బేరం కుదిరిన తర్వాత యధావిధిగా పనులు కొనసాగిస్తున్నారు అని ప్రజలు వాపోతున్నారు. శేరిలింగంపల్లి 49 సర్కిల్లో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీలో చిత్ర విచిత్రాలు..! ఇక్కడ టౌన్ ప్లానింగ్ విభాగంలో ఉన్నత స్థానంలో విధులు నిర్వహించిన ఓ అధికారి పెద్ద సంఖ్యలో ఓసీల జారీలో అవినీతికి పాల్పడినట్లు తెలుస్తుంది. తను జారీచేసిన అనుమతుల్లోనూ భారీ అవకతవకలకు పాల్పడినట్లు ఏకంగా అవినీతి నిరోధక శాఖ అధికారులే ఇటీవల గుర్తించి సదరు అధికారి జారీచేసిన అనుమతులపై పునః పరిశీలన జరపాలంటూ ఏకంగా ప్రభుత్వానికే సూచించడం విడ్డూరం. అయితే గత కొంతకాలంగా లాంగ్ లీవ్ లో ఉన్న సదరు అధికారి ఇటీవలే తిరిగి విధుల్లో చేరాడు. శేరిలింగంపల్లి సర్కిల్లో తన అవినీతి పర్వం కొనసాగించేందుకు ఇక్కడే సీట్ కేటాయించాలంటూ పైరవి చేసుకుంటున్నట్టు వినికిడి. శేరిలింగంపల్లి సర్కిల్ లో స్థానం దక్కితే అసలు ఆక్యుపెన్సి సర్టిఫికెట్ల అర్థాన్నే మార్చేస్తాడు అనడంలో అతిశయోక్తి లేదు. ఈ నిర్వాహానికి సైబరాబాద్ సీఎంసి అధికారులు ఇప్పటికైనా ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి పెట్టి చరమగీతం పాడాలని కాలనీలా ప్రజలు కోరుతున్నారు. ఈ విధంగా నిర్మించడం వలన డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుందని దుయ్యబట్టారు.

# ఫోన్ కాల్స్‌తోనే సర్ ప్రక్రియా..?

- ఇంటింటికీ వెళ్లాల్సిన BLOలు ఎక్కడ..?
- ఇంటి గడప దాటకుంటే ఓటరు జాబితా ప్రక్షాళన ఎలా..?
- మరణించిన ఓటర్లు, వలస వెళ్లిన కుటుంబాల వివరాలు గుర్తించేదెలా..?







భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / జూలై 10 / అక్షరం న్యూస్ :-అశ్వారావుపేట మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ూ×=) ప్రక్రియపై రోజురోజుకూ సందేహాలు, ఆరోపణలు పెరుగుతున్నాయి. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ూ×= దరఖాస్తులు అందించి, ఫారాలు ఎలా నింపాలి, ఏ పత్రాలు జత చేయాలి, ఓటరు వివరాలు ఎలా ధృవీకరించాలి అనే అంశాలపై అవగాహన కల్పించాల్సిన బూత్ లెవల్ అధికారులు (బీూలు) అనేక ప్రాంతాల్లో కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మరికొన్ని వార్డుల్లో ఇప్పటికీ ూ×= దరఖాస్తులు అందకపోవడం, తమ ప్రాంతానికి నియమించిన బీూ ఎవరో కూడా తెలియని పరిస్థితి నెలకొనడంతో ఓటర్లలో తీవ్ర అయోమయం వ్యక్తమవుతోంది.

### కనిపించని బీూలు... ఫోన్ కాల్స్‌తోనే ప్రక్రియా..?

పలు వార్డుల్లో బీూలు ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించకుండా ఫోన్ కాల్స్‌కే పరిమితమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో అధికారిక బాధ్యతల్లో లేని వ్యక్తులే ఫోన్ చేసి ఓటర్ల వివరాలు అడుగుతున్నారని, తమనే బీూలమని పరిచయం చేసుకుంటున్నారనే ఆరోపణలు కూడా వస్తున్నాయి. దీంతో అసలు అధికారిక బీూ ఎవరు..? ఓటర్లను సంప్రదిస్తున్నది ఎవరు..? అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

### ప్రజలకు అసలు బీూ ఎవరో తెలియని పరిస్థితి..!

చాలా మంది ఓటర్లకు తమ వార్డుకు నియమించిన బీూ పేరు ఏమిటో, ఎవరిని సంప్రదించాలో కూడా తెలియదని వాపోతున్నారు. ఎన్నికల ప్రక్రియలో ప్రజలకు మార్గనిర్దేశం చేయాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో కనిపించకపోవడంతో సమస్యలు ఎదురైతే ఎవరిని ఆశ్రయించాలో అర్థం కావడం లేదని చెబుతున్నారు.

### ఇంకా అందని ూ×= ఫారాలు..!

గడువు సమీపిస్తున్నప్పటికీ కొన్ని వార్డుల్లో ఇప్పటికీ ూ×= దరఖాస్తులు అందలేదని సమాచారం. దీంతో ఫారాలు ఎలా పొందాలి, ఎక్కడ సమర్పించాలి, ఏ పత్రాలు జత చేయాలి అనే విషయాల్లో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ఇంటింటికీ వెళ్లి వివరాలు చెప్పాల్సిన బీూలు కనిపించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

### ఇంటింటికీ సర్వే లేకుంటే ప్రక్షాళన ఎలా..?

ఓటరు జాబితా ప్రక్షాళన అంటే కేవలం దరఖాస్తులు పంపిణీ చేయడం మాత్రమే కాదు. ప్రతి ఇంటిని సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలించడం కూడా అంతే ముఖ్యమైన ప్రక్రియ. ఇంటింటికీ సర్వే జరగకపోతే మరణించిన ఓటర్ల వివరాలు, వలస వెళ్లిన కుటుంబాల సమాచారం, కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత వివరాలు, చిరునామా మారిన వారి వివరాలు ఎలా గుర్తిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఫోన్ కాల్స్‌తోనే ప్రక్రియ పూర్తి చేస్తే ఓటరు జాబితా ప్రక్షాళన ఉద్దేశమే దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### సమాధానం చెప్పాల్సింది ఎన్నికల శాఖే..!

ఇంటింటికీ వెళ్లి సేవలు అందించాల్సిన బీూలు ఎక్కడ..? ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎవరిది..? ఇంకా ూ×= ఫారాలు అందని వార్డుల పరిస్థితి ఏమిటి..? అధికారిక విధుల్లో లేని వ్యక్తులు ఓటర్లను సంప్రదిస్తున్నారనే ఆరోపణలపై విచారణ ఉంటుందా..? ఇంటింటికీ సర్వే లేకుండా ఓటరు జాబితా ప్రక్షాళన ఎలా పూర్తవుతుంది..? అనే ప్రశ్నలకు ఎన్నికల అధికారులు సమాధానం చెప్పాలని అశ్వారావుపేట మండల ప్రజలు కోరుతున్నారు. ూ×= ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించి ప్రతి అర్హుడైన ఓటరికి ఇంటి వద్దనే సేవలు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి

- హనుమకొండ డిపో మేనేజర్‌కు టిడబ్ల్యూజేఎఫ్ వినతి..



హనుమకొండ/జూలై భీమదేవరపల్లి/జూలై10/అక్షరం న్యూస్:-

జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం హనుమకొండ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌డబ్ల్యూజేఎ జాతీయ కౌన్సిల్ సభ్యులు చుంచు ఐలయ్య మాట్లాడుతూ ప్రస్తుతం మండల స్థాయి జర్నలిస్టులకు జిల్లా పరిధిలో మాత్రమే ఉచిత ప్రయాణం జిల్లా జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా మూడింట ఒక వంతు (1/3) రాయితీ మాత్రమే అమలులో ఉందని దీనివల్ల జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజాసేవలో నిరంతరం ఉండే జర్నలిస్టులకు మహిళల మాదిరిగానే రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే ఇతర రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణాల్లో ప్రస్తుతం అమలులో ఉన్న 1/3 రాయితీని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ సాతూరి చంద్రమౌళి, నాయకులు రాంపల్లి శ్రీనివాస్, బొలిశెట్టి అశోక్, బొల్లంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను గంటలోనే గుర్తించి అప్పగించిన ముల్కనూర్ పోలీసులు




హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 10/అక్షరం న్యూస్:-

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బస్టాండ్ సమీపంలో శుక్రవారం పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ముల్కనూర్ పోలీసులు గంట వ్యవధిలోనే గుర్తించి యజమానికి అప్పగించారు. ముల్కనూర్ గ్రామానికి చెందిన గీకుడు సరోజన్న తన చరవాణిని బస్టాండ్ సమీపంలో పోగొట్టుకోవడంతో వెంటనే ముల్కనూర్ పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే ఎస్సై రాజు ఆధ్వర్యంలో పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం స్థానిక సమాచారం ఆధారంగా గాలింపు చేపట్టి గంటలోపే సెల్‌ఫోన్‌ను గుర్తించి సరోజన్నకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ ప్రజలు విలువైన వస్తువులు పోగొట్టుకున్న వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే వీలైనంత త్వరగా గుర్తించి అప్పగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసుల వేగవంతమైన స్పందనకు బాధితురాలు సరోజన్న కృతజ్ఞతలు తెలిపారు.

## రెండు రోజుల్లో ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించండి

- ఓటర్లకు కీలక విజ్ఞప్తి
- ఫారం సమర్పించకుంటే ఓటరు వివరాలపై ప్రభావం పడే అవకాశం. తహశీల్దారు రాజేష్..



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 10/అక్షరం న్యూస్:-

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ (32) నియోజకవర్గ పరిధిలోని భీమదేవరపల్లి మండల ఓటర్లందరూ తమ ఎన్యుమరేషన్ ఫారాలను రాబోయే రెండు రోజుల్లోపు సంబంధిత బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ)లకు తప్పనిసరిగా అందజేయాలని భీమదేవరపల్లి తహశీల్దార్ సహాయ నియోజకవర్గ ఎన్నికల అధికారి రాజేష్ కోరారు. ఓటర్ల వివరాల సేకరణ కోసం పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి గడువులోపు సమర్పించాలని ఆయన సూచించారు. సమర్పించిన ఫారాలను నిర్ణీత సమయంలో ఆన్‌లైన్‌లో డిజిటైజ్ చేయాల్సి ఉన్నందున ఓటర్లు ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారం సమర్పించడం ప్రతి ఓటరు ప్రాథమిక బాధ్యత అని ఫారం సమర్పించకపోతే ఓటరు వివరాల సవరణలో ఇబ్బందులు తలెత్తడంతో పాటు ఓటరు వివరాలు ప్రభావితమయ్యే అవకాశం ఉంటుందని రాజేష్ హెచ్చరించారు. తమ అమూల్యమైన ఓటు హక్కును పరిరక్షించుకోవాలంటే ఈ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

మండలంలోని ప్రతి ఓటరు తమ కుటుంబ సభ్యులు, బంధువులు పొరుగువారికి కూడా ఈ విషయాన్ని తెలియజేసి, అందరూ గడువులోపు ఎన్యుమరేషన్ ఫారాలను బీఎల్ఓలకు సమర్పించేలా సహకరించాలని తహశీల్దార్ రాజేష్ కోరారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి






- హనుమకొండ డిపో మేనేజర్‌కు టిడబ్ల్యూజేఎఫ్ వినతి..

హనుమకొండ/జూలై భీమదేవరపల్లి/జూలై10/అక్షరం న్యూస్:-

జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం హనుమకొండ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌డబ్ల్యూజేఎ జాతీయ కౌన్సిల్ సభ్యులు చుంచు ఐలయ్య మాట్లాడుతూ ప్రస్తుతం మండల స్థాయి జర్నలిస్టులకు జిల్లా పరిధిలో మాత్రమే ఉచిత ప్రయాణం జిల్లా జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా మూడింట ఒక వంతు (1/3) రాయితీ మాత్రమే అమలులో ఉందని దీనివల్ల జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజాసేవలో నిరంతరం ఉండే జర్నలిస్టులకు మహిళల మాదిరిగానే రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే ఇతర రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణాల్లో ప్రస్తుతం అమలులో ఉన్న 1/3 రాయితీని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ సాతూరి చంద్రమౌళి, నాయకులు రాంపల్లి శ్రీనివాస్, బొలిశెట్టి అశోక్, బొల్లంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమానికి ఎస్‌బీఐతో మరింత సహకారం




- ముల్కనూర్ సహకార సంఘానికి ఎస్‌బీఐపూర్తి సహకారం.
- గోవింద్ నారాయణ్ గోయల్.

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 10/అక్షరం న్యూస్:-

రైతు సంక్షేమం వ్యవసాయాభివృద్ధి లక్ష్యంగా ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీతో భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ) భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తామని ఎస్‌బీఐ వ్యవసాయ వ్యాపార విభాగం ప్రభుత్వ ప్రాయోజిత పథకాల చీఫ్ జనరల్ మేనేజర్ గోవింద్ నారాయణ్ గోయల్ తెలిపారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంశుక్రవారం ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, జనరల్ మేనేజర్ రాంరెడ్డి గోవింద్ నారాయణ్ గోయల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ-ముల్కనూర్ సహకార సంఘం మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న భాగస్వామ్యం రైతులకు అందుతున్న సేవలు భవిష్యత్ సహకార అవకాశాలపై చర్చించారు.ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ గత 70 ఏళ్లుగా సంఘం రైతులకు వ్యవసాయ రుణాలు పంటల కొనుగోలు నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి-పంపిణీ ఎరువుల సరఫరా శాస్త్రీయ వ్యవసాయ సలహాలు గిడ్డంగుల సదుపాయాలు పాల ఉత్పత్తి అభివృద్ధి, మహిళా సాధికారత కార్యక్రమాలతో పాటు వివిధ సంక్షేమ సేవలు అందిస్తోందన్నారు. పారదర్శక పాలనతో పాటు సాంకేతికత ఆధారిత సేవలను సభ్యులకు అందిస్తున్నామని వివరించారు.



సమావేశంలో వ్యవసాయ రంగానికి సంస్థాగత రుణాల విస్తరణ డిజిటల్ బ్యాంకింగ్ సేవల బలోపేతం ప్రభుత్వ పథకాల సమర్థ అమలు వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధి విలువ ఆధారిత వ్యవసాయ ప్రాజెక్టులు రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు (ఎఫ్‌పీఓలు) ఆర్థిక సహకారం గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు.గోవింద్ నారాయణ్ గోయల్ మాట్లాడుతూ ముల్కనూర్ సహకార సంఘం దేశ సహకార రంగానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. రైతులు రుణాల చెల్లింపులో పాటిస్తున్న క్రమశిక్షణ ఎస్‌బీఐ విశ్వాసాన్ని మరింత పెంచిందన్నారు. భవిష్యత్తులో వ్యవసాయ రుణాలు మౌలిక సదుపాయాలు సాంకేతిక సహకారం ప్రభుత్వ పథకాల అమలు, ఆధునిక బ్యాంకింగ్ సేవల విస్తరణలో ఎస్‌బీఐ పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.







# అల్‌సబా రెస్టారెంట్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడి

- కంపుకొడుతున్న కిచెన్..!
- వాష్‌రూమ్ పక్కనే రుమాలి రొట్టెల తయారీ




శేరిలింగంపల్లి జోనల్ క్రైమ్ ప్రతినిధి: గచ్చిబౌలి బిర్యానీలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన నగరంలోని ప్రముఖ హోటళ్లలో దారుణాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఐటీ కారిడార్‌లోని గచ్చిబౌలిలో ఉన్న 'అల్‌సబా' రెస్టారెంట్‌పై ఆహార భద్రతా అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో హోటల్ నిర్వాహకుల నిర్లక్ష్యం, తిండి ప్రియుల ప్రాణాలతో ఆడుకుంటున్న తీరు చూసి అధికారులే షాకయ్యారు.

కార్మికులు వాడే అపరిశుభ్రమైన వాష్‌రూమ్‌కు సరిగ్గా పక్కనే ఎలాంటి మూతలు లేకుండా రుమాలి రొట్టెలను తయారు చేస్తుండటం ఇక్కడ కలకలం రేపింది. కిచెన్ లోపల ఈగలు ముసురుతున్న వాతావరణంలో చికెన్‌ను పడేయడమే కాకుండా, ఫ్రీజర్‌లో మాంసాన్ని కనీస నిబంధనలు పాటించకుండా ఇష్టమొచ్చినట్లు కుక్కేసినట్లు అధికారులు గుర్తించారు. ఇక పాత్రలు కడిగే వాష్ ఏరియాలో నీరంతా నిల్వ ఉండిపోయి కంపు కొడుతోంది. కనీసం హోటల్లో వాడే నీటి నాణ్యత పరీక్షల నివేదికలు గానీ, అక్కడ వంట చేసే మాస్టర్ల మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు గానీ యాజమాన్యం దగ్గర లేకపోవడం గమనార్హం. నిబంధనలను నిలువునా పాతరేసిన అల్‌సబా హోటల్ యాజమాన్యానికి అధికారులు నోటీసులు జారీ చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బదిలీపై వెళ్తున్న బ్యాంక్ అధికారికి సన్మానం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -10(అక్షరం న్యూస్ )
బదిలీపై వెళుతున్న బ్యాంక్ మేనేజర్ ను డైరెక్టర్లు, సిబ్బంది సన్మానించారు. ముస్తాబాద్ మండల కేంద్రం లోని కే డి సీసీ బ్యాంకు లో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న సురభి ప్రవీణ్ రావు బదిలీ అయ్యారు.ఆయన బ్యాంకులో అందరితో మమేకమై విశేష సేవలందించారని అన్నారు.విధి నిర్వహణలో సమర్థంగా పనిచేసి ఖాతాదారుల మన్ననలు పొందారని, ఆయన మునుముందు పై స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో పాక్స్ పోతుగల్ డైరెక్టర్లు కట్ట బాపు రావు , గన్నె నర్సింలు, సెక్రెటరీ జంగ కృష్ణ, పాక్స్ ముస్తాబాద్ సెక్రెటరీ ముద్దం భార్గవ రెడ్డి ,జి శ్రీనివాస్ రెడ్డి లు శాలువా తో సన్మానించారు

## అంగన్వాడీ చిన్నారులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన కౌన్సిలర్ మిండా హరిబాబు



134భద్రాద్రి కొత్తగూడెం /అశ్వరావుపేట / జూలై 10 / అక్షరం న్యూస్ :- అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు యూనిఫాంల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 10వ వార్డు కౌన్సిలర్ మిండా హరిబాబు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేశారు.

### చిన్నారుల అభివృద్ధికి అంగన్వాడీలు కీలకం

ఈ సందర్భంగా కౌన్సిలర్ మిండా హరిబాబు మాట్లాడుతూ, చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడైన చిన్నారికి అందేలా కృషి చేయాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, విద్య విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.యూనిఫాం ధరించడం వల్ల పిల్లల్లో క్రమశిక్షణ, సమానత్వ భావన, విద్యపై ఆసక్తి పెరుగుతుందని హరిబాబు పేర్కొన్నారు. వార్డులో చిన్నారుల సంక్షేమం, విద్యాభివృద్ధికి అవసరమైన ప్రతి కార్యక్రమానికి తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. చిన్నారులు ఉన్నత లక్ష్యాలను సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్, దయాకర్, కరుణ, రాంబాబు, శేఖర్, మస్తాన్, బాలాజీ, అంగన్వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

## అంగన్వాడి చిన్నారులకు ఏకరూప దుస్తుల పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం /అశ్వరావుపేట / జూలై 10 / అక్షరం న్యూస్ :- అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఉన్న అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ కొట్టె సునీత చేతుల మీదుగా చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేశారు.

### సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఈ సందర్భంగా కౌన్సిలర్ కొట్టె సునీత మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలు, పోషకాహారాన్ని ప్రతి అర్హ కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.

### కౌన్సిలర్‌కు ఘన సన్మానం

కార్యక్రమం సందర్భంగా అంగన్వాడీ కేంద్రం సిబ్బంది వార్డు కౌన్సిలర్ కొట్టె సునీతను శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా అంగన్వాడీ కేంద్రానికి అవసరమైన సహకారం అందిస్తానని కౌన్సిలర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలను కుదించాలానే ఆలోచనను మానుకోవాలి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 10 :
ప్రభుత్వ పాఠశాలలను కుదించే ఆలోచనలను వెంటనే మానుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొదల నాగరాజు అన్నారు శుక్రవారంఆయనమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం రోజురోజుకు అనేక సమస్యలతో సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటోంది. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కొరత, అధ్యాపకుల ఖాళీ పోస్టులు, హాస్టళ్లలో సరైన సౌకర్యాల లేమి, స్కాలర్‌షిప్‌లు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో విద్యార్థులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని అన్నారుముఖ్యంగా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా వేలాది మంది విద్యార్థుల చదువులు ప్రమాదంలో పడుతున్నాయి.రాష్ట్రంలో ఉన్న 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు కుదించాలానే ఆలోచనను మానుకోవాలి...పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి ఆయన డిమాండ్ చేశారుప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక, ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి.ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి.విద్యార్థి హాస్టళ్లలో నాణ్యమైన భోజనం, తాగునీరు, ఆరోగ్య మరియు భద్రతా సౌకర్యాలు కల్పించాలి కోరారుప్రభుత్వ విద్యాసంస్థలకు తగిన బడ్జెట్ కేటాయించి విద్యా నాణ్యతను పెంచాలి.నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే చర్యలను వేగవంతం చేయాలి అన్నారుపేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ప్రత్యేక విద్యా సహాయ పథకాలు అమలు చేయాలి.విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు చేపట్టాలి. రాష్ట్ర భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉంది. వారి విద్య, ఉపాధి, సంక్షేమం కోసం ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు రావాలని ఆయన అన్నారు
విద్యారంగ సమస్యలు తక్షణమే పరిష్కరించక పోతే సీఎం రేవంత్ రెడ్డి కార్యాలయం ముట్టడిస్తామని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు మనిత్ రాజ్, మానస, మండల కార్యదర్శి గౌడుగు రమేష్, మండల అధ్యక్షుడు సాయి నాయకులు అనీల్ సందీప్, కనుకరాజ్,అరుణ్ నగేష్, యశ్వంత్,రాకేష్,అఖిల్ పాల్గొన్నారు.

## 5వ తెలంగాణ పోలీస్ గేమ్స్ స్పోర్ట్స్ మీట్‌లో సత్తా చాటిన సైబరాబాద్ పోలీసులు





- **విజేతలను ఘనంగా సత్కరించిన సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్**

శేరిలింగంపల్లి జోనల్ క్రైమ్ ప్రతినిధి: మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జూలై 8, 9 తేదీల్లో నిర్వహించిన 5వ తెలంగాణ పోలీస్ గేమ్స్ & స్పోర్ట్స్ మీట్--2026లో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన క్లస్టర్--ఏ క్రీడాకారులు విశేష ప్రతిభ కనబర్చి మొత్తం 37 పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని విజేతలను సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయ ఆడిటోరియంలో పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్., ఘనంగా సత్కరించి నగదు ప్రోత్సాహకాలు, పతకాలు అందజేశారు.ఈ క్రీడా పోటీల్లో సైబరాబాద్ పోలీసులు 9 స్వర్ణ పతకాలు, 8 రజత పతకాలు, 20 కాంస్య పతకాలు సాధించి మొత్తం 37 పతక ఈవెంట్లలో విజయం నమోదు చేశారు. యోగా, ఆర్మ్ రెజ్లింగ్, వుషు, తైక్వాండో, బాక్సింగ్, కరాటే, జిమ్నాస్టిక్స్, పెన్‌చక్ సిలాట్, పవర్‌లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్ తదితర వ్యక్తిగత, జట్టు విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు.ఈ సందర్భంగా సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ.. విధులు నిర్వహిస్తూనే పరిమిత సమయంలో సాధన చేసి ఇంతటి విజయాన్ని సాధించడం అభినందనీయమని అన్నారు. ఇదే క్రీడా స్ఫూర్తిని అన్ని క్రీడల్లోనూ కొనసాగించి సైబరాబాద్ పోలీసుల కీర్తి పతాకాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు అవసరమైన శిక్షణ, క్రీడా సామగ్రి, ఇతర సౌకర్యాల కల్పనకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.పోలీస్ ఉద్యోగంలో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కూడా ఎంతో ముఖ్యమని, క్రీడలు ఒత్తిడిని తగ్గించి విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తోడ్పడతాయని సీపీ తెలిపారు. ప్రతి పోలీసు ఉద్యోగి ఏదో ఒక క్రీడలో పాల్గొనాలని సూచించారు. ప్రస్తుతం పతకాలు సాధించిన క్రీడాకారులు మరెందరికో స్ఫూర్తిగా నిలిచి కొత్త ప్రతిభను వెలికితీయాలని అన్నారు. క్రీడలు వ్యక్తులనే కాదు, దేశాల మధ్య కూడా స్నేహం, ఐక్యత, పరస్పర అవగాహనను పెంపొందించే గొప్ప వేదిక అని పేర్కొన్నారు. పోలీసు శాఖలో కూడా క్రీడా స్ఫూర్తితో కలిసి పనిచేస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని చెప్పారు.తెలంగాణ పోలీస్ గేమ్స్ & స్పోర్ట్స్ మీట్‌లో పతకాలు సాధించిన అధికారులు, సిబ్బందిని సైబరాబాద్ సీపీ అభినందించారు. వారి కృషి, క్రమశిక్షణ, అంకితభావం ఇతర పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొంటూ, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో సైబరాబాద్ పోలీసు క్రీడాకారులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ(ట్రాఫిక్) సన్ ప్రీత్ సింగ్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఎస్‌బీ డీసీపీ సుధీంద్ర, సైబర్ క్రైమ్స్ డీసీపీ పుష్ప, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఏడీసీపీలు, ఏసీపీలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ వెర్షన్ మీడియా ప్రచురణకు అనువుగా, వార్తా శైలిలో, పునరుక్తులు తగ్గించి రూపొందించబడింది.

## అక్రమ నిర్మాణాలు అధికారులకు కాసుల వర్షం..!





- *శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి లో చైన్మెన్ల హవా!*
- **ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు అంటే అంగట్లో సరుకులా..?**

శేరిలింగంపల్లి జోనల్ క్రైమ్ ప్రతినిధి: శేరిలింగంపల్లి మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. కాసులకు కక్కుర్తిపడి బిల్డర్లకు వత్తాసు పలుకుతున్న జిహెచ్ఎంసి అధికారులు, జి ప్లస్ 2 కు అనుమతి తీసుకుని 6, 7 ఫ్లోర్లు నిర్మాణం చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు, టెలికంనగర్, నల్లగండ్ల, కొండాపూర్, గోపనపల్లి, గచ్చిబౌలి, మాదాపూర్, శ్రీరామ్ నగర్, ప్రభుపాద తదితర ప్రాంతాల్లో అడ్డు అదుపు లేకుండా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఈ నిర్మాహకానికి ప్రత్యక్ష సాక్షులు జిహెచ్ఎంసి అధికారులు అని ప్రజలు నమ్ముతున్నారు. ఇక జిహెచ్ఎంసి లో పనిచేస్తున్న చైన్మెన్లు బిల్డర్లకు వత్తాసు పలుకుతూ తమకు అందినకాడికి దండుకొని పబ్బం గడుపుతున్న నేపథ్యం. ఇక ఓసీలు (ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల) జారీచేసి సీజ్ చేసిన బిల్డింగులను పునర్నిర్మించే దిశగా అధికారులే దారి చూపిస్తున్నారు. తాత్కాలికంగా బిల్డింగ్ సీజ్ చేసి పని ఆపుతున్నారు, అనంతరం బేరం కుదిరిన తర్వాత యధావిధిగా పనులు కొనసాగిస్తున్నారు అని ప్రజలు వాపుతున్నారు. శేరిలింగంపల్లి 49 సర్కిల్లో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీలో చిత్ర విచిత్రాలు..! ఇక్కడ టౌన్ ప్లానింగ్ విభాగంలో ఉన్నత స్థానంలో విధులు నిర్వహించిన ఓ అధికారి పెద్ద సంఖ్యలో ఓసీల జారీలో అవినీతికి పాల్పడినట్లు తెలుస్తుంది. తను జారీచేసిన అనుమతుల్లోనూ భారీ అవకతవకలకు పాల్పడినట్లు ఏకంగా అవినీతి నిరోధక శాఖ అధికారులే ఇటీవల గుర్తించి సదరు అధికారి జారీచేసిన అనుమతులపై పునః పరిశీలన జరపాలంటూ ఏకంగా ప్రభుత్వానికే సూచించడం విద్దూరం. అయితే గత కొంతకాలంగా లాంగ్ లీవ్ లో ఉన్న సదరు అధికారి ఇటీవలే తిరిగి విధుల్లో చేరాడు. శేరిలింగంపల్లి సర్కిల్లో తన అవినీతి పర్వం కొనసాగించేందుకు ఇక్కడే సీట్ కేటాయించాలంటూ పైరవి చేసుకుంటున్నట్లు వినికిడి. శేరిలింగంపల్లి సర్కిల్ లో స్థానం దక్కితే అసలు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల అర్థాన్నే మార్చేస్తాడు అనడంలో అతిశయోక్తి లేదు. ఈ నిర్వహానికి సైబరాబాద్ సీఎంసి అధికారులు ఇప్పటికైనా ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి పెట్టి చరమగీతం పాడాలని కాలనీలా ప్రజలు కోరుతున్నారు. ఈ విధంగా నిర్మించడం వలన డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుందని దుయ్యబట్టారు.



# మెదడుకు అసలైన విశ్రాంతి ఇవ్వడం అంటే ఏంటి.. ఏం చేయాలి..?

ఇప్పటి వేగవంతమైన జీవనశైలిలో చాలామంది మానసికంగా అలసిపోయాం అని చెబుతుంటారు. అయితే ఈ అనుభూతి నిజమైన అలసట కాకపోవచ్చు. ఎక్కువ సందర్భాల్లో అది జ్ఞానాత్మక ఒత్తిడి (కాగ్నిటివ్ ఓవర్లోడ్) అయి ఉండవచ్చు. ఉదయం లేవగానే మెదడు సమాచారం ప్రాసెస్ చేయడం ప్రారంభిస్తుంది. నోటిఫికేషన్లు, మెసేజ్‌లు, సంభాషణలు, పనుల గడువులు, చుట్టూ ఉండే శబ్దం, డిజిటల్ కంటెంట్ వంటివన్నీ దృష్టిని ఆకర్షిస్తాయి. శారీరక అలసటలా ఇది స్పష్టంగా కనిపించదు. మెదడు ఇప్పటికే తీసుకున్న సమాచారాన్ని ప్రాసెస్ చేయకముందే మరిన్ని ఇన్‌పుట్‌లను స్వీకరిస్తూనే ఉంటుంది. ఈ నిరంతర ఉద్దీపన ప్రభావం కాలక్రమేణా బయటపడుతుంది. దృష్టి లోపించడం, నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం, చిరాకు, సృజనాత్మకత తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. చాలా మంది దీనిని మెంటల్ డ్రెయిన్ గా భావించినా, అసలు కారణం మెదడుపై అధిక సమాచారం భారం పడటమే.

### నిరంతరం పనిచేయదు..

మనిషి మెదడు నిరంతరం పని చేయడానికి రూపొందించబడలేదు. శరీర కండరాలకు విశ్రాంతి అవసరమైనట్లే, మెదడుకూ విరామం అవసరం. ఈ విరామాలు సమాచారాన్ని సరిచేయడానికి, భావోద్వేగాలను నియంత్రించడానికి, ఆలోచనలను క్రమబద్ధం చేయడానికి సహాయపడతాయి. అయితే చాలామంది సోషల్ మీడియా స్క్రోలింగ్ లేదా టీవీ చూడడాన్ని విశ్రాంతిగా భావిస్తారు. కానీ ఇవి కూడా మెదడును ఉద్దీపన చేస్తాయి. చిత్రాలు, శబ్దాలు, సమాచారం వంటివి మెదడును పనిచేయించే కారణంగా, ఇది నిజమైన విశ్రాంతి కాదని నిపుణులు చెబుతున్నారు.

### ఏం చేయాలి..

మెదడుకు నిజమైన విశ్రాంతి ఇవ్వాలంటే ఉద్దేశపూర్వకంగా నిశ్శబ్ద సమయాన్ని కేటాయించాలి. నిశ్శబ్దంగా కూర్చోవడం, శ్వాసపై దృష్టి పెట్టడం, ధ్యానం చేయడం, ప్రకృతిలో గడపడం, లేదా ఎలాంటి అంతరాయం లేకుండా ఆలోచనలను స్వేచ్ఛగా ప్రవహించనివ్వడం వంటి చర్యలు మెదడును రీసెట్ చేయడంలో సహాయపడతాయి. అదేవిధంగా నాణ్యమైన నిద్ర కూడా మానసిక శక్తిని పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. మెదడుకు సరైన విశ్రాంతి లేకుండా నిరంతరం పని చేయిస్తే శరీరం స్ట్రెస్ హార్మోన్లను విడుదల చేస్తూనే ఉంటుంది. దీని వల్ల నర వ్యవస్థ ఎప్పుడూ అప్రమత్త స్థితిలో ఉంటుంది. ఈ ఒత్తిడి తక్కువగా అనిపించినా, దీర్ఘకాలంలో మానసిక, శారీరక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో చిరాకు, మతిమరుపు, భావోద్వేగ అలసట వంటి సమస్యలు పెరుగుతాయి. మరోవైపు సమయానుకూలంగా విరామాలు తీసుకుంటే దృష్టి పెరుగుతుంది, భావోద్వేగ స్థిరత్వం మెరుగుపడుతుంది, సవాళ్లను సమర్థంగా ఎదుర్కోగల సామర్థ్యం పెరుగుతుంది.

### సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల

# సమస్యల పరిష్కారానికై ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి






- సీసీటీఎన్ఎస్ 2.0 వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించి పోలీసు సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించాలి.
- లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్.

భద్రాద్రి కొత్తగూడెం / లక్ష్మీదేవిపల్లి / జూలై 10 / అక్షరం న్యూస్ -:

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను శుక్రవారం నాడు ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి,అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.



వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు.సీసీటీఎన్ఎస్ 2.0 వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించి పోలీసు సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించాలని సూచనలు చేశారు.సీఐఈఆర్ పోర్టల్ వినియోగంపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్టేషన్ పరిధిలోని క్రైమ్ ప్రాపర్టీని పరిశీలించి వాటి భద్రత,నిర్వాహన పై అధికారులకు పలు సూచనలు చేశారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. డయల్ 100 కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, చుంచుపల్లి సీఐ ఆర్. వెంకటేశ్వర్లు, ఎస్సైలు అఖిల, రాజమౌళి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# రెండేళ్లలో ప్రతి రైతుకూ మ్యాప్‌తో కూడిన 'భూదార్'





- భూభారతి'తో సరికొత్త భూ విప్లవం..
- చింతకాని సభలో మంత్రి పొంగులేటి కీలక ప్రకటన.
- ముల్లుగుమాడ్ రైతులకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి చేతుల మీదుగా రికార్డుల పంపిణీ..
- రెండేళ్లలోనే 71 వేల ఉద్యోగాల భర్తీ..
- త్వరలోనే మరో 20 వేల నోటిఫికేషన్లు.
- మహిళా సంఘాలకు సున్నా వడ్డీకే రూ.63 వేల కోట్లు.. ప్రతిపక్షాల అబద్ధాల ప్రచారాలపై మంత్రి పొంగులేటి ఫైర్..

ఖమ్మం జిల్లా / చింతకాని / జూలై 10 / అక్షరం న్యూస్ -: "భూభారతి కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాం. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి భూమినీ సర్వే చేసి, సాగులో ఉన్న ప్రతి రైతుకు మ్యాప్‌తో కూడిన 'భూదార్' కార్డును అందజేస్తాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. చింతకాని మండలం జగన్నాథపురం వద్ద రాష్ట్ర రైతాంగానికి రూ.9 వేల కోట్ల 'రైతు భరోసా' నిధులను జమ చేసిన సందర్భంగా నిర్వహించిన చారిత్రాత్మక 'రైతు ఆశీర్వాద సభ'లో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ , పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈ వేదికపై మంత్రి పొంగులేటి భూ సంస్కరణలతో పాటు ప్రభుత్వ ప్రగతిని వివరించారు.

### ముల్లుగుమాడ్‌లో పైలట్ ప్రాజెక్ట్ సక్సెస్..

ఇప్పటికే ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో భూభారతి పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద మధిర నియోజకవర్గంలోని ముల్లుగుమాడ్ రెవెన్యూ గ్రామంలో సర్వే పూర్తి చేసి, సుమారు 476 మంది రైతులకు మ్యాప్‌లతో కూడిన భూదార్ కార్డులను సిద్ధం చేశామన్నారు. ఈ సభా వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా రైతులకు ఈ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా అందరికీ ఇదే పద్ధతిలో కార్డులు ఇస్తామని మంత్రి ప్రకటించారు.



### నిరుద్యోగులకు వరం... మహిళలకు అండ

ఈ రెండున్నర ఏళ్లలోనే సుమారు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో మహిళా సంఘాలకు రూ.63 వేల కోట్లను సున్నా వడ్డీకే అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని మంత్రి కొనియాడారు. నిరుద్యోగ యువతను ఆదుకునేందుకు మొదటి రెండేళ్లలోనే రికార్డు స్థాయిలో 71 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, రాబోయే కొద్ది రోజుల్లోనే మరో 17 వేల నుంచి 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నామని సగర్వంగా ప్రకటించారు.

### అవినీతి పిల్లర్లపై కాళేశ్వరం...

ప్రస్తుత ప్రజా ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాలేదని, చేతల్లో చూపిస్తోందని మంత్రి అన్నారు. గత పాలకులు తాము చేసిన తప్పులను, అబద్ధాలను ఈ ప్రభుత్వంపై రుద్దాలని చూస్తున్నారని మండిపడ్డారు. "ఎన్నికల ముందే చెప్పాం... కాళేశ్వరం ప్రాజెక్టులోని ప్రతి పిల్లర్‌లోనూ అవినీతి కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని. ఇవాళ అదే నిజమైంది" అని విమర్శించారు. నీటిపారుదల శాఖపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయని, అబద్ధాల ప్రచారం మానుకోకపోతే ప్రజలు రాబోయే రోజుల్లోనూ తగిన బుద్ధి చెప్పడం ఖాయమనీ హెచ్చరించారు.


### పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లే లక్ష్యం..

అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు అందించడమే రేవంత్ అన్న నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రభుత్వం ఇళ్ల స్థలాల పంపిణీకి సంబంధించి రెండవ విడత పూర్తి చేసిందని, రాబోయే రోజుల్లో మిగిలిన విడతలను కూడా శరవేగంగా పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లు అందజేస్తామని హామీ ఇచ్చారు.



## భద్రాచలం రాములవారి మీద ఆన...

# ఇది మా కాంగ్రెస్ కార్యకర్తల మాట..










- తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ దే అధికారం...
- సీఎం రేవంత్ రెడ్డి

ఖమ్మం జిల్లా / చింతకాని టౌన్ / జూలై 10 / అక్షరం న్యూస్ -:రాష్ట్రంలోని రైతుల కళ్లల్లో ఆనందమే ప్రజా ప్రభుత్వానికి ఆశీర్వాదమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. వ్యవసాయం దండగ కాదు.. పండుగ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆశీర్వాద సభా వేదికగా అశేషంగా తరలివచ్చిన రైతాంగాన్ని ఉద్దేశించి చెప్పారు. గడిచిన 9 రోజుల్లో రూ. 9,000 కోట్ల మేరకు 73.30 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా చెల్లించిన సందర్భంగా ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో రైతు ఆశీర్వాద సభ నిర్వహించారు. సభా వేదికగా రైతు భరోసా చివరి విడతగా 1.44 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 1009.15 కోట్ల నిధులను విడుదల చేయడంతో పాటు రైతులకు ఈ-పట్టాదారు పాసుపుస్తకాలను జారీ చేసే కార్యక్రమానికి ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి , దుద్దిళ్ల శ్రీధర్ బాబు , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి , వాకిటి శ్రీహరి తో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం అశేషంగా తరలివచ్చిన రైతాంగాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. రైతులకు వ్యవసాయం పండుగ చేయాలని, రైతులు రాజును చేయాలన్న ఆలోచనతోనే గడిచిన 30 నెలల్లో 1 లక్ష 70 వేల కోట్ల రూపాయలు వ్యవసాయ రంగంపై ఖర్చు చేశామని చెప్పారు. రైతు భరోసా కింద గత ఏడాది జూన్‌లో 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు జమ చేశామని గుర్తుచేశారు. 30 నెలల్లో రైతు భరోసా కింద 36,135 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుండదని పెద్దలు చెప్పారని, రైతుల కళ్లల్లో ఆనందం చూడాలన్నదే మా ఆశయమని అన్నారు. రైతు భరోసా, రుణ మాఫీ, బీమా, గిట్టుబాటు ధరలు, సన్నవడ్లకు బోనస్, ఉచిత కరెంట్, నష్టపరిహారం.. ఇలా రైతు సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం గడిచిన 30 నెలల్లో 1.70 లక్షల కోట్లు ఖర్చు చేసిందని వివరించారు. సగటున ప్రతి నెలా రూ. 5,500 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు చేస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటికి రాష్ట్రం రూ. 8.11 లక్షల కోట్ల మేరకు అప్పులు ఉండగా, ఎంతో సమయస్ఫూర్తితో రాష్ట్రాన్ని నడిపిస్తూ గత ప్రభుత్వ పథకాలతో పాటు అదనంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రజలకు ఉపయోగపడే పథకాలన్నీ కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి గారు షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలను



ఉదహరించారు. ఎకరాకు రూ. 12 వేలకు పెంచి రైతు భరోసా అందిస్తున్నామన్నారు. 30 నెలల్లో రూ. 80 వేల కోట్ల మేరకు వడ్లను కొనుగోలు చేశామన్నారు. గత ప్రభుత్వ పథకాలతో పాటు అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు జారీ, సన్నబియ్యం పంపిణీ, 7 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం, మహిళా సంఘాలకు వెయ్యి బస్సులు అందించడం, బ్యాంకుల లింకేజీతో 60 వేల కోట్ల మేరకు రుణాలు అందించడం వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. మహిళలకు పండుగ సారెగా ఇందిరమ్మ చీరలు అందించడంతో పాటు ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోగా 67,717 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి అనేక అంశాలను వివరించారు. వచ్చే శాసనసభ ఎన్నికల 2029 మే, జూన్ లో జరుగుతాయని అంచనా వేసిన ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26కు, శాసనసభ స్థానాలు 119 నుంచి 182కు పెరుగుతాయని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో మంత్రిమండలి సభ్యులు అందరూ రోజుకు 18 గంటలు పనిచేస్తారని, తెలంగాణలో ఎవరికీ అన్యాయం జరగనివ్వమని, దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, మైనారిటీలు, వెనుబడిన వర్గాలు, మహిళలు, రైతులు, విద్యార్థుల సంక్షేమం కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా నిలబెడుతామని చెప్పారు. రాష్ట్రంలో మొక్కజొన్న రైతుల కోసం రూ. 3,504 కోట్లు విడుదల చేశారు. అలాగే, పలువురు రైతులకు ఈ-పట్టాదారు పాసుపుస్తకాలను అందించి ముఖ్యమంత్రి ఆ కార్యక్రమాన్ని సభా వేదికగా లాంఛనంగా ప్రారంభించారు.












## టీమిండియాపై బీసీసీఐ సీరియస్..

ఇంగ్లండ్ పర్యటనలో వరుసగా మూడు టీ20 మ్యాచ్‌ల్లో ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో భారత క్రికెట్ జట్టు కోచింగ్ స్టాఫ్‌పై వేటు పడే అవకాశాలు కనిపిస్తు న్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. టీ20 సిరీస్‌లో జట్టు కనబరిచిన నిరాశాజనక ప్రదర్శనపై బీసీసీఐ కోచింగ్ స్టాఫ్, ఆటగాళ్ల ప్రదర్శనను నిశితంగా సమీక్షించనుంది. నిజానికి ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కాంట్రాక్ట్ 2027 వరకు ఉన్నప్పటికీ, జట్టు ఇటీవలి పేలవమైన ఆటతీరుతో ఆయన పదవికే ముప్పు పొంచి ఉందని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో టీమిండియా బ్యాక్-టు-బ్యాక్ రెండు టీ20 సిరీస్‌లను కోల్పోయింది. మొదట ఐర్లాండ్ చేతిలో 2-0తో వైట్‌వాష్ అయిన భారత జట్టు, ఇప్పుడు ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లోనూ 3-0తో వెనుకబడి సిరీస్‌ను చేజార్చుకుంది. భారత్-ఇంగ్లండ్ మధ్య ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌లు జరగ్గా.. అందులో తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయిన సంగతి తెలిసిందే. ఇంగ్లండ్ పర్యటనలో మేనేజ్‌మెంట్ తీసుకున్న కొన్ని వివాదాస్పద నిర్ణయాల వల్లే బీసీసీఐ ఈ సమీక్షకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ముఖ్యంగా స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్‌ను జట్టు నుండి తప్పించడంపై మేనేజ్‌మెంట్‌పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇంగ్లండ్‌తో జరిగిన మొదటి టీ20 తర్వాత శాంసన్‌ను పక్కన పెట్టారు. అతని స్థానంలో వైభవ్ సూర్యవంశీని ఓపెనర్‌గా బరిలోకి దించినప్పటికీ, అతడు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. మరోవైపు ఇషాన్ కిషన్, తిలక్ వర్మల ఫామ్ కూడా టీమిండియాకు పెద్ద తలనొప్పిగా మారింది. ఐర్లాండ్ సిరీస్‌తో కలుపుకొని ఈ మొత్తం పర్యటనలో తిలక్ వర్మ బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలమయ్యాడు. అయితే, వరుసగా ఫెయిల్ అవుతున్నప్పటికీ కేవలం వైస్ కెప్టెన్ (ఉప-కెప్టెన్) అనే ఒకే ఒక్క కారణంతోనే తిలక్ వర్మను జట్టు నుండి తప్పించడం లేదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇక ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేయర్‌గా ఉన్న ఇషాన్ కిషన్ సైతం ఇంగ్లండ్‌లోని పిచ్‌ల స్వింగ్, బౌన్స్‌ను తట్టుకోలేక పరుగులు చేయడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాడు.

## బిగ్ బాష్ లీగ్‌కు ఆతిథ్యం ఇవ్వనున్న చెన్నై నగరం



ఈ ఏడాది డిసెంబర్‌లో ప్రారంభం కానున్న బిగ్ బాష్ లీగ్ (2026-27 సీజన్) ప్రారంభ మ్యాచ్‌కు భారతదేశం లోని చెన్నై నగరం ఆతిథ్యం ఇవ్వనుంది. తద్వారా భారత్‌లో ఒక మ్యాచ్‌ను నిర్వహించ బోతున్న తొలి విదేశీ క్రికెట్ లీగ్‌గా బిగ్ బాష్ లీగ్ రికార్డు నెలకొల్పనుంది. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో కలిసి మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో శుక్రవారం ఈ చరిత్రాత్మక ప్రకటనను అధికారికంగా వెల్లడించారు. డిసెంబర్ 12న చెన్నైలోని ఐకానిక్ 'ఎంఏ చిదంబరం స్టేడియం' (చేపాక్) లో జరిగే ఈ ఓపెనింగ్ మ్యాచ్‌లో మెల్బోర్న్ రెనెగేడ్స్, పెర్త్ స్కార్చర్స్ జట్లు తలపడనున్నాయి. డిసెంబర్ నెలలో భారతదేశం అంతటా జరగనున్న వారం రోజుల పాటు సాగే ఆస్ట్రేలియా సాంస్కృతిక, వ్యాపార, క్రీడా ఉత్సవం 'జీ డే నమస్తే'లో ఈ బిగ్ బాష్ లీగ్ మ్యాచ్ ఒక ప్రధాన ఆకర్షణగా నిలవనుందని ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య క్రీడలు, సాంకేతికత, పెట్టుబడులను పెంపొందించేందుకు కుదిరిన 'సహకార రోడ్‌మ్యాప్' లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. "భారతదేశం అంతటా, ముఖ్యంగా చెన్నైలో అద్భుతమైన క్రికెట్ ప్రేమికులు ఉన్నారు. చేపాక్ స్టేడియంలో మ్యాచ్‌కు భారీ సంఖ్యలో ప్రేక్షకులు వస్తారని మేము ఆశిస్తున్నాము" అని బిగ్ బాష్ లీగ్ ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ అలిస్టర్ డోబ్సన్ సంతోషం వ్యక్తం చేశారు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ కి ఉన్న క్రేజ్ దృష్ట్యా.. ఈ మ్యాచ్‌లో కూడా స్టాండ్స్ అంతా పసుపు రంగు జెండాలతో నిండిపోయే అవకాశం ఉందని ఆయన చమత్కరించారు.

## ఆఖరి టీ20కి భారత జట్టులో భారీ మార్పులు



రీఎంట్రీ ఇవ్వనున్న సంజూ శాంసన్

ఇంగ్లండ్ పర్యటనలో వరుస పరాజయాలతో సిరీస్ కోల్పోయిన టీమిండియా నామ మాత్రపు ఆఖరి టీ20కి సిద్ధమైంది. శనివారం సౌతాంప్టన్ వేదికగా జరిగే ఈ మ్యాచ్‌లో గెలుపే లక్ష్యంగా శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని టీమిండియా బరిలోకి దిగుతోంది. కనీసం ఈ మ్యాచ్‌లోనైనా గెలిచి పరువు కాపాడుకోవాలని టీమిండియా భావిస్తోంది. మరోవైపు ఈ మ్యాచ్ కూడా గెలిచి అంతర్జాతీయ టీ20 ర్యాంకింగ్స్‌లో భారత్‌ను వెనక్కినెట్టి అగ్రస్థానాన్ని కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఇంగ్లండ్ ఉంది. నాలుగో టీ20 విజయానంతరం ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ ఇదే విషయాన్ని తెలియజేశాడు. టీ20ల్లో అగ్రస్థానాన్ని అందుకోవడమే తమ లక్ష్యమని చెప్పాడు. దాంతో ఈ మ్యాచ్ హోరాహోరీగా సాగే అవకాశం ఉంది. పేలవ బ్యాటింగ్, చెత్త బౌలింగ్‌తో వరుస పరాజయాలను మూటగట్టుకున్న టీమిండియా.. ఆఖరి మ్యాచ్‌లో భారీ మార్పులు చేసే అవకాశం ఉంది. సంజూ శాంసన్ స్థానంలో వరుసగా మూడు మ్యాచ్‌లు ఆడి తీవ్రంగా నిరాశపర్చిన వైభవ్‌ను పక్కనపెట్టవచ్చు. లేదంటే అతన్ని కొనసాగించి ఇషాన్ కిషన్‌పై వేటు వేసి సంజూ శాంసన్‌ను ఫస్ట్ డౌన్‌లో ఆడించవచ్చు. ఏది ఏమైనా సంజూ శాంసన్ రీఎంట్రీ ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది.

# ఫ్రాన్స్ సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు


### 2-0 గోల్స్ తేడాతో మొరాకోను మట్టికరిపించిన ఫ్రాన్స్



ఫిఫా వరల్డ్ కప్-2026 సీజన్‌లో ఫ్రాన్స్ జోరు ఏమాత్రం తగ్గడం లేదు. ఫ్రాన్స్ జట్టు మరోసారి తన విశ్వరూపాన్ని ప్రదర్శించింది. ఉత్కంఠభరితంగా సాగిన నాకౌట్ పోరులో2-0 గోల్స్ తేడాతో మొరాకోను మట్టికరిపించింది. ఈ గెలుపుతో సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఫ్రాన్స్ స్టార్ స్ట్రైకర్ కిలియన్ ఎంబాపె అద్భుతమైన ఆట తీరును ప్రదర్శించాడు. ఈ ఘన విజయంతో ప్రపంచకప్ చరిత్రలో వరుసగా మూడోసారి (2018, 2022, 2026) సెమీఫైనల్‌కు చేరిన జట్టుగా ఫ్రాన్స్ సరికొత్త రికార్డు సృష్టించింది. మ్యాచ్ ఆరంభం నుంచే ఫ్రాన్స్ మైదానంలో దూకుడును ప్రదర్శించింది. బంతిని ఎక్కువసేపు తమ ఆధీనంలో ఉంచుకుంటూ ఆటపై పట్టు సాధించింది. ఈ క్రమంలో గోల్ చేయడానికి 30వ నిమిషంలో ఫ్రాన్స్ ఆశించిన అవకాశం లభించింది. స్టార్ ప్లేయర్ ఎంబాపె మొరాకో డిఫెన్స్‌ను దాటుకుంటూ బాక్స్ లోపలికి దూసుకెళ్లగా, మొరాకో డిఫెండర్ నౌసైర్ మజ్రావోయి అతడిని కిందపడేశాడు. దీనితో రెఫరీ ఫ్రాన్స్‌కు పెనాల్టీని ప్రకటించారు. ఎంబాపె షాట్ కొట్టగా, మొరాకో గోల్‌కీపర్ యాసిన్ బోనో అద్భుతమైన డైవ్‌తో ఎంబాపె కొట్టిన బంతిని చాలా సులువుగా పట్టుకుని ఫ్రాన్స్ సంబరాలను అడ్డుకున్నాడు. ఫస్టాఫ్ ముగిసే సమయానికి ఇరు జట్ల స్కోరు 0-0తో సమంగా నిలిచాయి. సెకండాఫ్‌లో మొరాకో జట్టు వ్యూహాత్మకంగా పుంజుకోవడానికి ప్రయత్నించింది. కానీ, ఫ్రాన్స్ ఆ జట్టును నిలువరించింది. మ్యాచ్ 60వ నిమిషంలో ఫ్రాన్స్ స్టార్ ఆటగాడు ఎంబాపె, బాక్స్ పైభాగం నుంచి బంతిని నెట్ ఫార్ కార్నర్‌లోకి పంపాడు. గోల్‌కీపర్ బోనో ఎంత ప్రయత్నించినా ఆ బంతిని ఆపలేకపోయాడు. ఈ అద్భుతమైన గోల్‌తో ఫ్రాన్స్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మొదటి గోల్ వచ్చిన ఉత్సాహంలో ఫ్రాన్స్ మరింత వేగంగా కదిలింది. మొరాకో జట్టు కోలుకునే లోపే ఉస్మాన్ డెంబెలే మ్యాచ్ మైలురాయిని మార్చేశాడు. డూయే అందించిన పాస్‌ను అందుకున్న డెంబెలే బంతిని నెట్ బాట పట్టించాడు. దీంతో ఫ్రాన్స్ ఆధిక్యం 2-0కు చేరింది. రెండు గోల్స్ వెనుకబడిన మొరాకో మ్యాచ్‌లోకి తిరిగి రావడానికి తమ స్టార్ ఆటగాళ్లు సోఫియాన్ రహిమి, సోఫియాన్ అమ్రబాత్, జకారియా ఎల్ ఊహాదీలను సబ్‌స్టిట్యూట్‌లుగా రంగంలోకి దించింది. కానీ, ఫలితం లేకుండా పోయింది. మ్యాచ్ చివరి పది నిమిషాల్లో మొరాకో గోల్ కోసం సర్వశక్తులూ ఒడ్డింది. చివరి నిమిషాల్లో ఫ్రాన్స్ తరఫున సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన మాతెటా,బార్కోలా జోడి మూడో గోల్ కోసం గట్టి ప్రయత్నం చేసింది. కానీ, అది సాధ్యం కాలేదు. దీంతో 2-0తో ఫ్రాన్స్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో చేసిన గోల్‌తో కెప్టెన్ కిలియన్ ఎంబాపె అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో పలు మైలురాళ్లను అందుకున్నాడు. ఫ్రాన్స్ ఫుట్‌బాల్ చరిత్రలోనే అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో నేరుగా 100 గోల్స్‌లో భాగస్వామ్యాన్ని పంచుకున్న మొదటి ఆటగాడిగా ఎంబాపె నిలిచాడు. ఇంటర్నేషనల్ కెరీర్‌లో ఫ్రాన్స్ తరఫున అతను ఇప్పటివరకు వ్యక్తిగతంగా 64 గోల్స్ చేయడమే చేశాడు. అలాగే, 36 గోల్స్ అసిస్ట్‌లు అందించాడు. దీంతో 100 గోల్స్ మైలురాయిని అందుకున్నాడు. 2018, 2022, 2026 ఎడిషన్లన్నింటిలో కలిపి ఎంబాపె ప్రపంచకప్‌లో తన మొత్తం గోల్స్ సంఖ్యను 20కి పెంచుకున్నాడు. వరల్డ్ కప్‌లో అత్యధిక గోల్స్ చేసిన లియోనెల్ మెస్సీ (21 గోల్స్) ఆల్-టైమ్ రికార్డుకు ఎంబాపె కేవలం ఒక్క గోల్ దూరంలో ఉన్నాడు. ప్రస్తుత 2026 ప్రపంచకప్‌లో ఎంబాపెకు ఇది 8వ గోల్. దీంతో మెస్సీతో కలిసి ఈ టోర్నీలో అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా 'గోల్డెన్ బూట్' రేసులో సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచాడు. ఈ మ్యాచ్‌లో చివరి 15 నిమిషాలు మిగిలి ఉండగా ఎంబాపె స్థానంలో జీన్-ఫిలిప్ మాతెటా సబ్‌స్టిట్యూట్‌గా మైదానంలోకి వచ్చాడు. దీనితో ఎంబాపె గాయపడ్డాడనే వార్తలు గుప్పుమన్నాయి. మ్యాచ్ అనంతరం దీనిపై ఎంబాపె క్లారిటీ ఇచ్చాడు. అది చాలా చిన్న యాంకెల్ గాయం మాత్రమేనని, నేను పూర్తిగా బాగున్నానని చెప్పాడు. ఆ సమయంలో మ్యాచ్‌ను విజయవంతంగా ముగించడానికి నాకంటే మాతెటా అయితేనే బాగా సరిపోతాడని భావించి వ్యూహాత్మకంగా తీసుకున్న నిర్ణయం అదని చెప్పుకొచ్చాడు. తన ఫిట్‌నెస్ గురించి కంగారు పడాల్సిన అవసరం లేదన్నారు.

# 7 ఏళ్ల తర్వాత భారత్ చెత్త రికార్డు..!

భారత టీ20 క్రికెట్ జట్టుకు ప్రస్తుతం ఏమాత్రం కలిసిరావడం లేదు. ఒకప్పుడు పొట్టి ఫార్మాట్‌లో తిరుగులేని శక్తులుగా వెలిగిన భారత ఆటగాళ్లు.. ఇప్పుడు వరుస వైఫల్యాలతో అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేస్తున్నారు. బ్రిస్టల్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసిన టీమిండియా.. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌ను 0-3తో చేజార్చుకుంది. ఈ ఓటమితో భారత క్రికెట్ జట్టు ఒక చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది.






2019 తర్వాత భారత్ వరుసగా రెండు ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లను కోల్పోవడం ఇదే తొలిసారి. ఐపీఎల్ 2026 ముగిసిన వెంటనే టీమిండియాకు ఏదీ కలిసిరావడం లేదు. ఇంగ్లాండ్ పర్యటనకు రాకముందు ఐర్లాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ 0-2తో వైట్‌వాష్ అయింది. అప్పట్లోనే తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న భారత జట్టు.. ఇంగ్లాండ్ సిరీస్‌లో పుంజుకుంటుందని భావించినా పరిస్థితి మరింత దిగజారింది. ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి మ్యాచ్ వర్షం వల్ల రద్దు కాగా.. ఆ తర్వాత జరిగిన రెండు, మూడు, నాలుగో టీ20 మ్యాచ్‌లలో ఇంగ్లాండ్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి వరుస విజయాలు అందుకుంది. ఫలితంగా ఐర్లాండ్ తర్వాత ఇంగ్లాండ్ చేతిలోనూ భారత్ సిరీస్ ఓడిపోవాల్సి వచ్చింది.గతంలో 2019 సంవత్సరంలో భారత్ ఇలాగే వరుసగా రెండు టీ20 సిరీస్‌లను కోల్పోయింది. అప్పట్లో న్యూజిలాండ్ చేతిలో 1-2తో, ఆ తర్వాత ఆస్ట్రేలియా చేతిలో స్వదేశంలో 0-2తో భారత్ ఓడిపోయింది. మళ్లీ ఏడేళ్ల తర్వాత (2026లో) టీమిండియా అలాంటి ఘోరమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. మెగా ఐసీసీ టోర్నీలు దగ్గరపడుతున్న వేళ, భారత జట్టు ఇలా ద్వైపాక్షిక సిరీస్‌లలో వరుసగా ఓడిపోవడం సెలెక్టర్లను, మేనేజ్‌మెంట్‌ను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఇక ఈ సిరీస్‌లో భాగంగా జులై 11న అంటే శనివారం సౌథాంప్టన్ వేదికగా ఐదో టీ20 జరగనుంది. ఈ మ్యాచులోనైనా గెలిచి.. భారత్ పరువు నిలుపుకుంటుందో లేదో చూడాలి.

# మూడు స్టేడియాలకు నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ షాక్

భూగర్భ జలాల వినియోగానికి సంబంధించి సెంట్రల్ గ్రౌండ్ వాటర్ అథారిటీ (జ+ఔా), ట్రైబ్యునల్ జారీ చేసిన నోటీసులకు స్పందించడంలో విఫలమైన మూడు క్రికెట్ స్టేడియాలకు నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ భారీ షాకిచ్చింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు, తమ అనుమతి లేకుండా ఆ మైదానాలలో ఎలాంటి క్రీడా కార్యకలాపాలు నిర్వహించకుండా రాయ్‌పూర్ షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియం, జైపూర్ సవాయ్ మాన్‌సింగ్ స్టేడియం, ముంబయి డీవై పాటిల్ స్టేడియాలపై ఎన్జీటీ శుక్రవారం నిషేధం విధించింది. కెట్ మైదానాల నిర్వహణకు మురుగునీటి శుద్ధి కర్మాగారం నుంచి శుద్ధి చేసిన నీటిని ఉపయోగించాలి. కానీ, కొన్ని స్టేడియాలు దానికి బదులుగా భూగర్భ జలాలు లేదా మంచినీటిని ఉపయోగిస్తున్నాయి. అయితే మంచినీటి, భూగర్భ జలాల వినియోగంతోపాటు భూగర్భ జలాల నిల్వ, వర్షపు నీటి స్టోరేజ్? కోసం వ్యవస్థలను ఏర్పాటు చేయకపోవడం వంటి విషయాలపై వివరణ కోరుతూ ఇటీవల ఎన్జీటీ మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది.పిచ్, మైదానాల నిర్వహణకు ఉపయోగించే నీటి వనరులను సెంట్రల్ గ్రౌండ్ వాటర్ అథారిటీ కి వెల్లడించనందుకుగానూ వారి కార్యకలాపాలను ఎందుకు నిలిపివేయకూడదో చెప్పాలని వివరణ కోరుతూ గత ఏప్రిల్‌లోనే ఈ ట్రైబ్యునల్ దిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియంతో సహా షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియం (రాయ్‌పుర్), సవాయ్ మాన్‌సింగ్ స్టేడియం (జైపుర్), డీవై పాటిల్ స్టేడియం (ముంబయి), భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఏకానా క్రికెట్ స్టేడియం (లఖ్?నవూ), బారాబతి స్టేడియాలకు (కటక్) నోటీసులు జారీ చేసింది. అయితే ఈ నోటీసులకు పలు స్టేడియాలు స్పందించాయని ఎన్జీటి ఛైర్‌పర్సన్ జస్టిస్ ప్రకాశ్ శ్రీవాస్తవ, బోర్డు సభ్యుడు అఫ్రోజ్ అహ్మద్‌తో కూడిన ధర్మాసనం జులై 02 నాటి ఉత్తర్వుల్లో పేర్కొంది. లఖ్?నవూ



స్టేడియం, దిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియాలు తమ సమాధానాలను దాఖలు చేశాయని పేర్కొంది. అయిదే ఇందులో జైట్లీ స్టేడియం సమాధానం దాఖలు చేసిన తర్వాత జ+ఔా మరింత సమాచారాన్ని కోరింది. ఇక బారాబతి స్టేడియం సమాధానం దాఖలు చేయడానికి నాలుగు వారాల సమయం కోరిందని ధర్మాసనం పేర్కొంది. అయితే మిగిలిన మూడు స్టేడియాలు మాత్రం పదేపదే పంపిన నోటీసులు పంపించినప్పటికీ స్పందించడం లేదని, జరిమానా విధించినా అవి పట్టించుకోవడం లేదని సీజీడబ్ల్యూఏ తరఫు న్యాయవాది ధర్మాసనానికి నివేదించారు. దీంతో తమ అనుమతి లేకుండా ఆ స్టేడియాల్లో ఎలాంటి క్రీడా కార్యకలాపాలు నిర్వహించకూడదంటూ ఆ మూడు స్టేడియాలపై ఎన్జీటి నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై తదుపరి విచారణ ఆగస్టు 17కు వాయిదా వేసింది. "దేశంలోని వివిధ ప్రాంతాలలో నెలకొన్న తీవ్రమైన నీటి కొరత సమస్యను దృష్టిలో ఉంచుకుని, ఈ స్టేడియాలు ట్రైబ్యునల్ నోటీసుకు స్పందించి, తగిన దిద్దుబాటు చర్యలు తీసుకుంటాయని మేం ఆశించాము. కానీ ట్రైబ్యునల్ నుంచే కాకుండా సీజీడబ్ల్యూఏ నుంచి కూడా పదేపదే నోటీసులు పంపినప్పటికీ ఈ మూడు స్టేడియాల నుంచి ఎటువంటి స్పందన రాలేదు. అందుకే తదుపరి విచారణ తేదీ వరకు ట్రైబ్యునల్ అనుమతి లేకుండా షహీద్ వీర్ నారాయణ్ సింగ్, సవాయ్ మాన్‌సింగ్, డీవై పాటిల్ క్రికెట్ స్టేడియాలు తమ మైదానాల్లో ఎటువంటి క్రీడా కార్యకలాపాలను నిర్వహించకుండా మధ్యంతర ఆదేశాల ద్వారా నిలిపివేస్తున్నాం" అని ట్రైబ్యునల్ పేర్కొంది.

# విజయ్ జన నాయగన్‌కు ఎ సర్టిఫికెట్

### పలు మార్పులు సూచించిన సెన్సార్ బోర్డు

తమిళనాడు సీఎం, నటుడు విజయ్ కథానాయకుడిగా, హెచ్.వినోద్ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన 'జన నాయగన్' చిత్రం ఎట్టకేలకు సెన్సార్ పనులు పూర్తి చేసుకుంది. దాదాపు ఏడు నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత సెన్సార్ బోర్డు ఈ సినిమాకు 'ఏ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. అయితే మొత్తం మూడు గంటల నిడివితో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాలో దాదాపు 12 కీలక మార్పులు చేయాలని బోర్డు సూచించింది. ఇందులో భాగంగా విజయ్ నేతృత్వంలోని రాజకీయ పార్టీ 'తమిళగ వెట్రి







కళగం' ప్రస్తావన ఉన్న డైలాగ్‌లను పూర్తిగా తొలగించాల్సి ఉంటుందని. అలాగే 'అంబేడ్కర్ చట్టం' అనే డైలాగ్‌ను మార్చాలని, ఓ పుస్తకం కవర్‌పై అంబేడ్కర్ ఉన్న విజువల్స్‌ను సవరించాలని బోర్డు స్పష్టం చేసింది. ఇక దేశభక్తికి సంబంధించిన అంశాల్లో భాగంగా భారత జాతీయ జెండా కింద పడుతున్నట్లు ఉన్న ఒక కీలకమైన షాట్‌ను పూర్తిగా తొలగించాలని ఆదేశించింది. వీటితో పాటు సినిమాలో 'రంగనాథర్', 'ఓం' అనే పదాలతో పాటు 'ఆపరేషన్ మేలుహా' వివరణలో వచ్చే 'న్యూ ఇండియా' అనే పదాన్ని మ్యూట్ చేయాల్సిందిగా పేర్కొంది.

సమాజంలో సున్నితమైన అంశాలకు సంబంధించి ఒక చిన్నారిని తగలబెడుతున్నట్లు ఉన్న విజువల్స్‌ను పూర్తిగా తొలగించి, వాటి స్థానంలో వేరే విజువల్స్ రీప్లేస్ చేయాలని బోర్డు వెల్లడించింది. అలాగే సినిమాలో 'షీలా రాణి' అనే పేరు ఎక్కడ వచ్చినా మార్చాలని, అంతర్జాతీయ అంశాలకు సంబంధించిన సద్దాం హుస్సేన్ ఉరితీత డైలాగ్‌ను కూడా మ్యూట్ లేదా రీప్లేస్ చేయాలని సూచించింది. వీటితో పాటు మరికొన్ని సన్నివేశాల్లో వచ్చే వివాదాస్పద పదాలను కూడా మ్యూట్ చేయాలని సెన్సార్ బోర్డు ఆదేశాల జాబితాలో పేర్కొంది. ఈ సినిమాలో విజయ్‌కు జోడీగా పూజా హెగ్డే నటించగా, మమితా బైజు కీలక పాత్ర పోషించిన ఈ చిత్రం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ భారీ మార్పులన్నింటినీ పూర్తి చేసుకుని జులై 24న 'జన నాయగన్' థియేటర్‌లలో సందడి చేసేందుకు సిద్ధమవుతోంది.

# కొత్త కథనంతో వచ్చిన లెనిన్

### అఖిల్ నటనా తీరు అద్భుతం


టైటిల్ ప్రకటించిన నాటి నుంచీ అఖిల్ 'లెనిన్' సినిమాపై అంచనాలు మొదలయ్యాయి. అఖిల్ రగ్గడ్ గెటప్, కథా నేపథ్యం, ప్రచార చిత్రాలు, విడుదలైన పాటలు.. ఇవన్నీ సినిమాపై ఆసక్తిని పెంచాయి. అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మాతలు కావడంతో కచ్చితంగా సినిమా బావుంటుందని ఆడియన్స్ ఫిక్సయిపోయారు. అఖిల్ కెరీర్‌లో 'లెనిన్'కి వచ్చినంత హైప్ మరే సినిమాకూ రాలేదన్నది నిజం. ఎట్టకేలకు ఈ శుక్రవారం 'లెనిన్'గా అఖిల్ థియేటర్లలోకి అడుగపెట్టాడు. ఇది రాయలసీమలోని రామాపురం అనే గ్రామం పగలకు, ప్రతీకారాలకు దూరంగా ఉంటుంది. రక్తం ఆ నేలను అప్పటివరకూ తాకలేదు. ఆ ఊరిలో సంప్రదాయ జాతర జరుగుతుండగా, ఓ పదేళ్ల పిల్లాడు ఆ ప్రాంతంలోకి అడుపెట్టాడు. అ పిల్లాడి పేరు 'లెనిన్'. అమ్మానాన్న లేని అనాథ అయిన లెనిన్‌ని ఆ ఊరి పెద్దావిడ(ఈశ్వరీరావు) అక్కున చేర్చుకుంది. ఆమె కొడుకైన వసంత్(ప్రమోద్ పంజు)తో లెనిన్‌కి బలమైన స్నేహబంధం ఏర్పడింది. వసంత్‌తో పాటు లెనిన్ కూడా ఆ ఇంట్లోనే పెరిగి పెద్దయ్యాడు.. కట్ చేస్తే.. కొన్నేళ్ల తర్వాత లెనిన్ జైలు నుంచి విడుదలయ్యాడు. ఆ ఊరిలోకి అడుగుపెట్టి ఆ ఊరి జనాలైన వందమందిని నరికి చంపాడు. చివరకు తన ప్రాణస్నేహితుడైన వసంత్‌ని కూడా అతి దారుణంగా పొడిచి చంపాడు. అసలు లెనిన్ జైలుకి ఎందుకెళ్లాడు? రక్తం రుచే




తెలియని ఆ నేలపై రక్తపాతం ఎందుకు సృష్టించాడు? ప్రాణ స్నేహితుడైన వసంత్ ప్రాణాన్ని ఎందుకు బలి తీసుకున్నాడు? ఈ ప్రశ్నలకు సమాధానమే అసలు కథ.

పరువు, ప్రేమ, స్నేహం, నమ్మకద్రోహం నేపథ్యంలో సాగే కథ ఇది. కథకుడు, దర్శకుడు మురళీకిశోర్ అబ్బూరి ఈ కథను నడిపించిన తీరు బావుంది. ఇదొక విభిన్నమైన స్క్రీన్‌ప్లే. ప్రథమార్థం ఇదేదో పరువు కోసం ప్రాణాలు తీసే వ్యక్తుల చుట్టూ తిరిగే కథగానే అంతా భావిస్తారు. కానీ సెకండాఫ్‌లో ఈర్ష్య, ద్వేషం, నమ్మకద్రోహం కోణాలు కథలో బహిర్గతమవుతాయి. ఈర్ష్య, ద్వేషం అనేవి పవిత్రమైన స్నేహాన్ని సైతం నిర్వీర్యం చేస్తాయని ఈ కథ ద్వారా మురళీకిశోర్ అబ్బూరి తెలిపారు. అనాధగా ఆ ఊరు వచ్చిన లెనిన్ 'నా' అనుకున్న వారందర్నీ సంపాదించుకున్నానని భ్రమ పడతాడు. తాను ఎప్పటికీ అనాథనేనని తెలుసుకుకోవడంతో కథ ముగుస్తుంది. స్నేహానికీ, ప్రేమకీ లొంగిపోయే లెనిన్ నమ్మకద్రోహానికి బలైపోయాడు. అదే ఈ సినిమా కథ. చాలా సీరియస్ స్జబెక్ట్ ఇది. క్షణక్షణానికి మారుతున్న వ్యక్తుల మనస్తత్వాలను ఈ సినిమాలో చూడొచ్చు. మంచి వాళ్లుగా కనిపిస్తున్న మేకవన్నె పులుల మధ్య జీవితాన్ని సాగించి, సర్వం కోల్పోయిన లెనిన్‌ని ఈ సినిమాలో చూడొచ్చు. ప్రథమార్ధం చివరి ఇరవై నిమిషాల్లో సినిమాలోని అసలు కథ మొదలైంది. కథలోకి వెళ్లడం ఆలస్యం కావడం వల్ల కథనం నిదానించినట్టు అనిపిస్తుంది. ద్వితీయార్థం ఆద్యంతం ఊహించని మలుపులతో ఆసక్తికరంగా సినిమా సాగింది. మొత్తంగా దర్శకుడు మురళీకిశోర్ వైవిధ్యమైన కథనంతో ఈ కథను నడిపించి సినిమాను నిలబెట్టారు.

ఇక 'లెనిన్'గా కొత్త అఖిల్‌ని ఈ సినిమాలో చూస్తారు. ఇప్పటివరకూ ఆయన చేసిన సినిమాలన్నీ ఒకెత్తూ, 'లెనిన్' ఒకెత్తు. అమాయకత్వం, మంచి తనం, మూర్ఖత్వం కలగలిసిన ఈ పాత్రలో అఖిల్ జీవించాడనే చెప్పాలి. అతనిలోని పరిపూర్ణమైన నటుడ్ని 'లెనిన్'లో చూడొచ్చు. ముఖ్యంగా ద్వితీయార్థంలో అఖిల్ అద్భుతంగా నటించాడు. అతని కెరీర్‌లో బెస్ట్ పెర్‌ఫార్మెన్స్‌గా 'లెనిన్'ని చెప్పొచ్చు. ఇక భాగ్యశ్రీబోర్సే తనదైన అందచందాలతోపాటు చక్కటి అభినయంతో కూడా ఆకట్టుకున్నది. ఈ సినిమాలో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన వసంత్‌గా నటించిన ప్రమోద్ పంజు గురించి. తనది ఇందులో మేకవన్నె పులి లాంటిపాత్ర. మంచివాడిగా కనిపిస్తూ ఉన్నట్టుండి దుర్మార్గుడిగా ఎస్టాబ్లిష్ అయ్యే పాత్ర అది. ఆ పాత్రలో తన నిజంగా అదరహో అనిపించాడు. ఈ సినిమాతో అతనికి మంచి పేరు రావడం ఖాయం. ఇక శివాజీ, ఈశ్వరీరావు, రాంకీ.. ఇలా అంతా పరిధిమేర పాత్రలకు న్యాయంచేశారు.





# స్మృతి మంధాన 'ట్రిపుల్ సెంచరీ'!

టీమిండియా వైస్ కెప్టెన్ స్మృతి మంధాన చరిత్ర సృష్టించింది. అంతర్జాతీయ మహిళల క్రికెట్‌లో 300 మ్యాచ్‌ల మైలురాయి అందుకున్న అతి పిన్న వయస్కురాలిగా నిలిచింది. ప్రతిష్టాత్మక లార్డ్స్ మైదానం వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఏకైక టెస్ట్ ద్వారా 29 ఏళ్ల స్మృతి మంధాన ఈ ఫీట్ సాధించింది. ఓవరాల్‌గా ఈ ఘనతను అందుకున్న 12వ మహిళా క్రికెటర్‌గా గుర్తింపు పొందింది. ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందు ఈ రికార్డ్ గురించి మాట్లాడుతూ.. స్మృతి మంధాన సంతోషం వ్యక్తం చేసింది. గత రాత్రే తనకు ఈ రికార్డ్ గురించి తెలిసిందని వెల్లడించింది. లార్డ్స్ వేదికగా 2017 మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్ ఆడిన విషయాన్ని, ఆ కఠిన టోర్నీ తర్వాత తన భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితిని గుర్తు చేసుకుంది.'గత రాత్రే నేను 300వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడబోతున్నాననే విషయం తెలిసింది. ఓ ప్లేయర్‌గా ప్రతీ ఫార్మాట్‌లో ఎన్ని మ్యాచ్‌లు ఆడామనే విషయాన్ని లెక్కించుకోలేం. లార్డ్స్ వేదికగా ఆడిన 2017 ప్రపంచకప్ ఫైనల్ నాకు ఇంకా గుర్తుంది. ఆ ప్రపంచకప్‌లో నేను సరిగ్గా ఆడలేదు. నాకు మళ్లీ టీమిండియా తరఫున ఆడే అవకాశం లభిస్తుందా? అని అప్పుడు అనిపించింది. అలాంటి పరిస్థితుల నుంచి పుంజుకొని ఇప్పుడు లార్డ్స్ మైదానంలో 300వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడటం కంటే గొప్ప విషయం మరొకటి లేదు.లార్డ్స్ వేదికగానే టీ20 ప్రపంచకప్ సెమీస్ చేరే అవకాశం మాకు లభించింది. కానీ ఆ అవకాశాన్ని మేం సద్వినియోగం చేసుకోలేకపోయాం. కానీ ఇది క్రికెట్. ముందుకు సాగాల్సిందే. సెంచరీ చేసినా.. డకౌట్ అయినా.. మైదానంలో వెళ్లిన ప్రతీసారి సున్నా నుంచే మొదలు పెట్టాలి. టీమ్ విషయంలో కూడా అంతే. మంచి, చెడు రోజులు ఉంటాయి. కానీ మేం దేశం తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబర్చేందుకు ప్రయత్నిస్తాం. ఈ ఏకైక టెస్ట్ కోసం మా జట్టు అన్ని విధాల సిద్ధమైంది.'అని స్మృతి మంధాన తెలిపింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ ఫీల్డింగ్ ఎంచుకోగా.. భారత్ తరఫున తెలుగు తేజం శ్రీచరణి అరంగేట్రం చేసింది. యస్తికా భాటియా తిరిగి జట్టులో చేరింది. ఈ మ్యాచ్‌లో షెఫాలీ వర్మ డకౌట్ కాగా.. స్మృతి మంధాన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుంది. జెమీమాతో కలిసి ఇన్నింగ్స్‌ను నడిపిస్తుంది.

# షూటింగ్‌ల ఒత్తిడి నుంచి రెస్ట్

### యూరప్ టూర్ వెళ్లనున్న ప్రభాస్






పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'స్పిరిట్', హను రాఘవపూడి డైరెక్షన్‌లో వస్తున్న 'ఫౌజీ' చిత్రాలతో పాటు బ్లాక్‌బస్టర్ హిట్స్ 'సలార్', 'కల్కి 2898 ' సీక్వెల్స్ కూడా ఆయన చేతిలో ఉన్నాయి. అయితే.. బ్యాక్ టు బ్యాక్ షూటింగ్‌లతో తీరిక లేకుండా గడుపుతున్న ప్రభాస్, త్వరలోనే కాస్త బ్రేక్ తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ హైదరాబాద్‌లో 'స్పిరిట్' సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్నారు. హీరో ప్రభాస్ మరియు హీరోయిన్ త్రిప్తి డిమ్రి పై కొన్ని కీలక సన్నివేశాలతో పాటు యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్నారు. ఇక స్పిరిట్ లేటెస్ట్ షెడ్యూల్ పూర్తయిన వెంటనే ప్రభాస్ ఒక చిన్న విరామం తీసుకోనున్నారు. సుమారు పదిరోజుల పాటు వెకేషన్ కోసం ఆయన యూరప్ వెళ్లనున్నట్లు సమాచారం. యూరప్ టూర్ ముగించుకుని తిరిగొచ్చిన తర్వాత, ప్రభాస్ తన పూర్తి ఫోకస్‌ను 'ఫౌజీ' సినిమాపై పెట్టనున్నట్టుగా తెలుస్తోంది. హను రాఘవపూడి దర్శకత్వంలో పీరియాడిక్ లవ్ స్టోరీగా రాబోతున్న ఈ చిత్రంతో ఇమాన్వి హీరోయిన్‌గా పరిచయమవుతోంది. ఇప్పటికే షూటింగ్ చివరి దశకు చేరుకోగా.. బ్యాలెన్స్ షూటింగ్‌ను కంప్లీట్ చేసే ఎ÷-లానింగ్‌లో ఉన్నాడు డార్లింగ్. ఆ తర్వాత స్పిరిట్ పూర్తి చేసి.. కల్కి 2 సెట్స్‌లో జాయిన్ అవనున్నాడు. ఇక ఆ తర్వాత సలార్ 2 సెట్స్ పైకి వెళ్లనుంది. ప్రస్తుతానికి ప్రభాస్ ఈ భారీ లైనప్‌తో బిజీగా ఉన్నాడు. అందుకే.. ఒక స్మాల్ బ్రేక్ తీసుకుంటున్నాడని చెప్పొచ్చు.

# లెనిన్ టీమ్‌కు సమంత విషెస్

అక్కినేని అఖిల్ హీరోగా తెరకెక్కిన 'లెనిన్' చిత్రం ప్రేక్షకుల ముందుకు రావడంతో సినీ పరిశ్రమ నుంచి ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతు న్నాయి. ఈ సందర్భంగా స్టార్ హీరోయిన్ సమంత చేసిన సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు ప్రత్యేక ఆకర్షణగా మారింది. సినిమా విడుదల రోజునే 'లెనిన్' ట్రైలర్‌ను షేర్ చేస్తూ చిత్ర బృందానికి ఆమె బెస్ట్ విషెస్ తెలియజేయడం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సమంత తన పోస్ట్‌లో.. ఇప్పటికే బ్లాక్‌బస్టర్ వైబ్స్ కనిపిస్తున్నాయి. మొత్తం టీమ్‌కు ఆల్ ది బెస్ట్ అంటూ శుభాకాంక్షలు తెలిపింది. ముఖ్యంగా అఖిల్‌కు కూడా విజయాన్ని ఆకాంక్షిస్తూ ఆమె చేసిన ఈ పోస్ట్ అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఇటీవల సమంత ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' భారీ విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఆ సినిమా గురించి 'లెనిన్' ప్రమోషన్స్‌లో అఖిల్ కూడా సానుకూలంగా స్పందించారు. షూటింగ్ పనుల్లో బిజీగా ఉండటంతో ఇంకా సినిమా చూడలేదని చెబుతూ, లేడీ ఓరియెంటెడ్ చిత్రంలో యాక్షన్‌కు ప్రాధాన్యం ఇవ్వడం తనకు నచ్చిందని, సమంతకు మంచి విజయం దక్కడం సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. ఇప్పుడు అఖిల్ సినిమాకు సమంత కూడా అదే తరహాలో శుభాకాంక్షలు తెలియజేయడంతో ఇద్దరి మధ్య ఉన్న పరస్పర గౌరవం మరోసారి హైలైట్ అయింది. వ్యక్తిగత అంశాలను పక్కనబెట్టి మంచి సినిమాలను, సహచర నటీనటులను ప్రోత్సహించడం ప్రశంసనీయమని సోషల్ మీడియాలో కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి.

# రోషన్ కనకాల కొత్త మూవీ ప్రారంభం



టాలీవుడ్ యువ నటుడు రోషన్ కనకాల కథానాయకుడిగా ఓ వినూత్నమైన భారీ ప్రాజెక్ట్ అధికారికంగా పట్టాలెక్కింది. గత చిత్రాలకు పూర్తి భిన్నంగా, సరికొత్త సైన్స్ ఫిక్షన్ రొమాంటిక్ కామెడీ కథాంశంతో తెరకెక్కనున్న ఈ చిత్రం హైదరాబాద్‌లో అత్యంత ఘనంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. వైవిధ్యభరితమైన కథలను వెండితెరపై ఆవిష్కరించడంలో దిట్ట అయిన ప్రముఖ దర్శకుడు వి.ఐ. ఆనంద్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కి కథ, స్క్రీన్‌ప్లే అందిం చడమే కాకుండా, స్వయంగా సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం విశేషం. ఈ చిత్రంతో విజయ్ కె. కమిశెట్టి దర్శకుడిగా టాలీవుడ్‌కి పరిచయం అవుతున్నారు. సైన్స్ ఫిక్షన్, ఫాంటసీ, ప్రేమ, వినోదం వంటి అన్ని రకాల వాణిజ్య అంశాలను కలగలిపి ప్రేక్షకులను ఒక సరికొత్త ఊహాజనిత ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఈ కథను సిద్ధం చేశారు. ఈ చిత్రంలో రోషన్ కనకాల సరసన గహాజీ కథానాయికగా నటిస్తోంది. ఇక అత్యంత వైభవంగా జరిగిన ఈ ముహూర్తు వేడుకకు టాలీవుడ్ ప్రముఖులు హాజరై చిత్ర యూనిట్‌కు బెస్ట్ విషెస్ తెలియజేశారు. యువ హీరో నిఖిల్ సిద్దార్థ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టగా, టాలీవుడ్ టాప్ సినిమాటోగ్రాఫర్ కె.కె. సెంథిల్ కుమార్ కెమెరా స్విచ్ ఆన్ చేసి చిత్ర బృందాన్ని ఆశీర్వదించారు. విజువల్ వండర్‌గా తెరకెక్కనున్న ఈ సినిమా టైటిల్‌ను మేకర్స్ ప్రస్తుతం సస్పెన్స్‌గా ఉంచారు, త్వరలోనే టైటిల్ మరియు పూర్తి నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను అధికారికంగా ప్రకటించనున్నారు. అన్ని హంగులు అద్దుకుని త్వరలోనే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్‌ను జరుపుకోనుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609